17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 27 ఏప్రిల్ 2024 | పేజీలు 13

టిడిపిలోకి కొనసాగుతున్న
# వలసల పరంపర

**రాప్తాడులో వైఎస్ఆర్సిపికి ఓటమి తప్పదా?**
**నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున చేరికలు**
**టీడీపీలోకి రావాలనుకున్న వారు ధైర్యంగా రావచ్చు**
**మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయి. తాజాగా రాప్తాడు మండల కేంద్రం, చెన్నే కొత్తపల్లి మండలం పులేటిపల్లికి చెందిన వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున టీడీపీలోకి చేరారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కనగానపల్లి మండలం వేపకుంట, రామగిరి మండలం కొండాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో వీరికి పరిటాల శ్రీరామ్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఇప్పటికే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పార్టీలు మారుతున్న వారిని బెదిరిస్తున్నారని

మిగతా 4లో




ఔను ఇది నిజమే!!
పట్టించుకోని అధికారులు

# ఆసుపత్రిలో దొంగలు పడ్డారు!!

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రధాన అధికారి కార్యాలయం నుంచే టివి అపహరణ**

**ఇంటి దొంగల పనేనా అంటూ అనుమానం..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగలు పడ్డారు.. అవునండి ఇది నిజమే..!! మీరు నమ్మినా నమ్మకపోయినా ఇది అక్షరాల 100% నిజం. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం జనాలు తిరుగుతూనే ఉంటారు. ప్రధాన సెక్యూరిటీ సిబ్బంది సైతం నిత్యం పర్యవేక్షిస్తూనే ఉంటారు... అయినా రూ.లక్షల విలువ చేసే టీవీని రెండవ కంటికి తెలియకుండా టక్కుమని అపహరించుకొని వెళ్లారు గుర్తు తెలియని దుండగులు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన అత్యంత చర్చనీయాంశంగా మారింది.

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

మిగతా 03

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ఆధిపత్య పోరులో కొట్టుమిట్టాడుతోందన్న బహిరంగ విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రంలో నిత్యం చోటు చేసుకుంటున్న అవినీతి చర్యలతో ఆలయ ప్రధాన అర్చకులకు, ఆలయ కార్యనిర్వాహణ అధికారికి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది.

పెన్నహోబిలం క్షేత్రంలో
# ఆధిపత్య పోరు..

- అస్తవ్యస్తంగా ఆలయ పాలన
- నూతన రథం తయారీ టెండర్ పెంపులో భారీ అవినీతికి కుట్ర
- స్వామి లడ్డు ప్రసాదం విక్రయాల్లో అంతులేని అవినీతి

**ఉరవకొండ, మేజర్ న్యూస్**

దీంతో ఆలయ పాలన అస్తవ్యస్తంగా తయారయిందన్న ఆరోపణలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. స్వామి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు వారికి అవసరమైన కనీస సదుపాయాలు అందడం లేదని పెదవి విరుస్తున్నారు. వివరాల్లోకి వెళితే స్వామి వారి నూతన రథం తయారీ టెండరులో చోటు చేసుకున్న అవకతవకలు ప్రధాన అర్చకులకు రుచించడం లేదు. నూతన బ్రహ్మ రథం తయారీ ఖర్చు రెండింతలు పెంచి రూ కోటి నిధులు స్వాహా చేసేందుకు టెండర్ దారుతో కుమ్మక్కై ఆలయ కార్యనిర్వాహణాధికారి చేసిన ప్రయత్నాలు ఇటీవల కాలంలో పత్రికల

03



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఉత్తర ద్వార గోపురం



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే...
గ్రామ పంచాయతీలకు
# సర్వాధికారాలు

**ప్రచారంలో దూసుకుపోతున్న ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి ఇంటింట ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. శుక్రవారం వజ్రకరూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి వై. మధుసూదన్ రెడ్డి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి కాంగ్రెస్ కూటమి మేనిఫెస్టోలో పొందుపరిచిన తొమ్మిది గ్యారంటీలను ప్రజలకు వివరిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తన పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని విమర్శించారు.

02

పన్నులు కట్టే ప్రజల కోసం
ఆదర్శ మున్సిపాలిటీగా
# తీర్చిదిద్దుతా



**ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 13వ, 14వ వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించిన తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్ షో, ర్యాలీల్లో పాల్గొన్నారు. అమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఉంది కానీ వాటి నుంచి ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని,

మిగతా 02



కూటమి పార్టీలకు
# బుద్ధి చెబుదాం

- ఆ నాయకులది పూటకో మాట
- కదిరి అభివృద్ధిపై మాకు ప్రణాళికలు ఉన్నాయి
- ఎన్నికల ప్రచారంలో బి.ఎస్ మక్బూల్

**తలుపుల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి పార్టీలన్నీ జతకట్టి కూటమిగా ఏర్పడ్డాయని.. కూటమికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, కూటమి నాయకులది పూటకో మాటగా ఉందని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మ ద్ ఎద్దేవా చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం లకు కల్పించిన నాలుగు శాతం రిజర్వే షన్లను తీసివేయాలని చూస్తున్న మతతత్వ పార్టీ బిజెపితో జతకట్టి అవసరాల కోసం పూటకొక్క మాట మారుస్తున్న కూటమి సభ్యులకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. శుక్ర వారం మండల పరిధి లోని ఉడుములకుర్తి, గొల్లపల్లి తండా, ఓదులపల్లె పంచా యతీల పరిధిలోని గ్రామాలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు

మిగతా 3లో

అనంత వెంకటరామిరెడ్డిని
# గెలిపించండి

**ఎన్నికల ప్రచారంలో అనంత కుటుంబ సభ్యులు**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** త్వరలో జరిగే ఎన్నికల్లో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ తరఫున పోటీ చేస్తున్న అనంత వెంకటరామిరెడ్డిని గెలిపించాలని అనంత కుటుంబ సభ్యులు కోరారు. శుక్రవారం నగరంలోని ఆజాద్ నగర్‌లో అనంత మాలతి, అనంత సువర్ణ, అనంత నందిత, అనంత మేఘన, అనంత లిఖిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో పాటు అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతపురం మరింత అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డిని, ఎంపీగా శంకర నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పాలనకు, వైసీపీ పాలనకు మధ్య తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. గతంలో సంక్షేమ పథకాలు అందుకోవాలంటే జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వచ్చేదని, కానీ నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే.. అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తేనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఐదేళ్లలో అనంతపురంలో జరిగిన మార్పును గమనించి అనంతను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

## తరిమెల కోనారెడ్డిని కలిసిన శంకర నారాయణ



గార్లదిన్నె మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మెన్ తరిమెల కోనారెడ్డి ని అనంతపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోనారెడ్డి ని శంకర నారాయణ కోరడం జరిగింది. ఈ సందర్భంగా తరిమెల కోనారెడ్డి మాట్లాడుతూ శింగనమల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు,అనంతపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ గెలుపు కోసం తాను తమ బృందం తప్పకోకుండా పనిచేస్తామని తెలియజేశారు.

## ప్రచారంలో మెలకువలు పాటించాలి...

### జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ రుద్రంపేట పంచాయితీలో జనసేన - టిడిపి - బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహిస్తున్న ముఖ్య నాయకులు, కార్యకర్తలతో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి సమావేశం నిర్వహించారు.జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ని అత్యధిక మెజార్టీతో ఎలా గెలిపించాలో.... ప్రచారంలో ఎటువంటి మెలకువలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలో ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు కుంటిమద్ది జయరాంరెడ్డి సలహాలు సూచనలు ఇచ్చారు.

## జనసేన జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్‌ను కలిసిన హిందూపురం నాయకుడు ద్రోణ వెంకటేష్

### పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘన సన్మానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన పార్టీలో నూతనంగా చేరిన హిందూపురం బీసీ సామాజిక వర్గం నాయకులు ద్రోణ వెంకటేష్ శుక్రవారం అనంతపురం రాంనగర్ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మి పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వరుణ్ మాట్లాడుతూ... జనసేన పార్టీలో బీసీ లకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తే భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి అభివృద్ధికి పాటుపడే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సరైన అవకాశాలు లభిస్తాయి అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో క్రమశిక్షణతో ఐకమత్యంగా పనిచేయాలని కాయగూరల లక్ష్మీపతి సూచించారు. జనసేన జిల్లా కార్యదర్శిలు కిరణ్ కుమార్, అవకు విజయ్ కుమార్, ముప్పురి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దేకుంట గ్రామంలో ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో శుక్రవారం



ప్రాథమిక పాఠశాల నందు ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో ఉన్నవారికి మందులు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కన్యాకుమారి, ఈఓఆర్డి మాధవరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగదీష్, సచివాలయ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి లు శ్రావణి, ఎర్రమ్మ, వసుంధర, సునీత, ఏఎన్ఎంలు పార్వతి, రాధమ్మ, భారతి, ఈశ్వరమ్మ, దీప, వనిజ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారము సాధారణ ఎన్నికలలో భాగంగా బెలుగుప్ప మండలంలోని సెక్టార్ 22 పరిధిలో గల పోలింగ్ కేంద్రాలు (192, 183, 181, 182, 184) అనగా బెలుగుప్ప తాండ, నక్కల పల్లి, శ్రీరంగాపురం, బూది వర్తి గుండ్ల పల్లి లోని కనీస మౌలిక సదుపాయాలు త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగు దొడ్లు, తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బ రాజు, ఈఓఆర్డి మాధవ రెడ్డి, సెక్టోరియల్ అధికారి సుధాకర్, రూట్ ఆఫీసర్ జగదీష్ మరియు బూత్ లెవెల్ ఆఫీసర్స్ దేవేంద్ర, చంద్ర, రామ్ మోహన్, హనుమంత రావు, వెన్నెల పాల్గొనడం జరిగినది.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

### గుమ్మనూరు శ్రీనివాసులు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన(ఎన్డీఏ) ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు గుంతకల్లు నియోజకవర్గం గుండాల తాండ గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి పేద ప్రజలు అనేకరకాల ఇబ్బందులకు గురయ్యారని నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు తరలిపోవడం మనం చూసామని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వస్తే ఈ రాష్ట్రాన్ని అమ్మేస్తాడని కాబట్టి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసి ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంను గెలిపించాలని గుండాల తాండ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుండాల తాండ గ్రామ



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్, చాయపురం చంద్ర, ప్రకాష్ రెడ్డి, పెద్ద బాబు, బండారి శివ, ఓబులేసు, వాల్మీకి సతీష్, బసప్ప, పాండు, శ్రీరామ్, రాంచంద్ర, ములకలపెంట్ల నాగరాజు, పాతకోచెరువు రామచంద్ర, కొంగనపల్లి వీరంజీ, పాతకోచెరువు మద్దిలేటి, పులుగుట్టపల్లి తాండ నారాయణ నాయక్ మరియు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి బాటలో శ్రీధర్స్ సిసిఈ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : యువతకు ఉపాధి బాటలో శ్రీధర్స్ సిసిఈ పయనిస్తోందని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అందులో భాగంగా శ్రావణి ఇండియన్ బ్యాంక్ లో అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్గా ఎన్నికైనందుకు శ్రీధర్స్ సీసీఈ సంస్థ డైరెక్టర్లు శేషు కుమార్ అరవింద్ కుమార్లు అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ.. మా తల్లిదండ్రులు నాగరాజు, విద్యామణి శిక్షణ సమయంలో తనకు ఎంతో చేయూతనిచ్చారన్నారు. అలాగే శిక్షణలో క్లాస్ రూమ్ టీచింగ్, రెగ్యులర్ మాక్ టెస్ట్ ల నిర్వహణ, లైబ్రరీ ఫెసిలిటీ, ఇంటర్వ్యూ గైడెన్స్, ఆన్లైన్ క్లాసెస్, మోటివేషనల్ వీడియోస్ ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. సంస్థ డైరెక్టర్లు మాట్లాడుతూ.. 2007 లో స్థాపించబడిన శ్రీధర్స్ సంస్థ ద్వారా శిక్షణ పొందినవారు ప్రభుత్వ బ్యాంకింగ్ రంగాల్లో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాల్లో పనిచేయడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండలం ఆనందరావుపేట గ్రామం శివర్లో మద్యం అమ్ముతున్న రామాంజనేయులు ను ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం అరెస్టు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ రామాంజనేయులు తెల్లని ప్లాస్టిక్ సంచి నీ గుర్తించి అందులో సోదాలు చేయగా సుమారు 30.180 ఏంఎల్ మద్యం బాటిల్లు ఉన్నట్లు గుర్తించిన ఎస్ ఐ మద్యం బాటలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సింగనమల మండల ప్రజలు ఎన్నికల నిమిత్తం ఎలాంటి అసంఘిక కార్యక్రమాలు జరిగిన గుట్కా కర్ణాటక మద్యం అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తులు ఎవరైనా ఉన్న వెంటనే సింగనమల పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలను అందిస్తామని అన్నారు. అక్రమ మద్యం పట్టువేతలు చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బంది ధనంజయ భాష సిబ్బంది పాల్గొన్నారు.

## పన్నులు కట్టే ప్రజల కోసం ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

» మొదటి పేజీ తరువాయి

ప్రజల నుంచి పన్నులు కట్టించుకుంటున్నారే తప్ప వాటికి సరైన పారిశుద్ధ పనులు చేయించడం లేదని వారు ప్రజల నుంచి పన్నులు అయితే కట్టించుకుంటున్నారు. తప్పితే వాటి ద్వారా ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజిలు, పారిశుద్ధ పనులు చేయకుండా ప్రజలను రోగాలా బారిన పడేస్తున్నారని మరో రెండు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు వేసుకుని అవసరమైన చోట డ్రైనేజిలు, సీసీ రోడ్లు నిర్మించి ప్రజలు కట్టిన పన్నులకు న్యాయం చేస్తామని, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంటామన్నారు. అందుకు మే 13 వ తేదీన జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు సర్వాధికారాలు

» మొదటి పేజీ తరువాయి

పంచాయతీలకు కేంద్రం విడుదల చేసిన నిధులను పక్క దారి పట్టించి సర్పంచులకు సైతం కనీస గౌరవం లేకుండా చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్రామాభివృద్ధిలో సర్పంచ్ కీలక పాత్ర వహించే విధంగా పాలను సాగిస్తామన్నారు. విభజన హామీల అమలుతోపాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనకు ఇండియా కూటమి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు రూ.400ల వరకు కూలి డబ్బులు పెంచుతామని, రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తామన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఓటర్లలో భరోసా కల్పించారు. మహాలక్ష్మి పథకం కింద ఇంటిలో ఒక మహిళకు ఏడాదికి రూ లక్ష సాయాన్ని అందజేస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి హస్తం గుర్తుకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్టీ మండల కన్వీనర్ శ్రీకాంత్ వర్మ, సోనియా సీన, అబ్బాస్, సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శి విరుపాక్షి, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అబార్షన్ వికటించి నిండు గర్భిణి మృతి

### అబార్షన్ చేసినది గుంతకల్లుకు చెందిన ఏఎన్ఎం తల్లిగా గుర్తింపు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అబార్షన్ వికటించినిండు గర్భిణి మృతి చెందిన సంఘటన గుంతకల్లు పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు వజ్రకరూరుకు చెందిన మాధవి 28 సంవత్సరాలు భర్త వెంకటేష్ ఈమెను బళ్లారి జిల్లా చేర్లగురికి ఇచ్చి వివాహం చేశారు. ఆమె 4 నెలల గర్భిణి. కడుపులో ఉన్నది ఆడపిల్ల మగ పిల్లవాడ అని తెలుసుకోవాలని కర్నూలు జిల్లా డోన్ కి వెళ్లి తెలుసుకొని వచ్చింది. కడుపులో ఉన్నది ఆడపిల్లని తెలియడంతో గుంతకల్లులోనే తిలక్ నగర్లో కథల వీధికి చెందిన ఒక ఏఎన్ఎం తల్లివద్దకు సంప్రదించారు. ఆమె నేను అబార్షన్ చేస్తానని వారికి మాట ఇచ్చి వారితో డబ్బులు కూడా తీసుకొని, శుక్రవారం ఉదయం అబార్షన్ చేస్తుండగా రక్తస్రావం ఎక్కువ కావడంతో



ఆమె నా చేతకాదని చేతులెత్తేయడం జరిగింది. దాంతో కుటుంబ సభ్యులు మాధవిని గుంతకల్లులోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడ వారు కూడా పరిస్థితి తీవ్రంగా ఉందని మాతో కాదని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని చెప్పారు. దాంతో బంధువులు కొన ఊపిరితో ఉన్న మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో వైద్యులు వైద్యం అందించిన ఫలితం లేకపోవడంతో గర్భిణి మృతి చెందింది. ఇలాంటి సంఘటనలు గుంతకల్లులో అనేకంగా జరుగుతూ ఉన్న సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

## నారాయణపురం పంచాయతీలో
# టిడిపి విస్తృత ప్రచారం..
### దగ్గుపాటి ప్రసాద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ మద్దతుగా నారాయణపురం పంచాయతీ ప్రహ్లాద నగర్ బిజెపి కొట్టాల్ లో ఇంటింటా ప్రచార కార్యక్రమం అట్టసంగా ప్రచారం సాగింది. ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ కీ ఓటు వేయాలని ఇంటింటికి కరపత్రం ఇస్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. అభివృద్ధి జరగాలంటే సంక్షేమ పథకాలు రావాలంటే ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి గెలవాలి బాబు ముఖ్యమంత్రి కావాలంటే మీరందరూ కూడా సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, యూనిట్ ఇంచార్జ్ జయప్రకాష్ యాదవ్, బూత్ ఇంచార్జ్ లు.రంగనాథ్, శ్రీరాములు, మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో మాజీ డైరెక్టర్ మునీంద్ర, పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు పి. శారద, రంగరాజు, రమేష్, వడ్డే హరి, వెంకట్ రాముడు వడ్డే శ్రీనివాసులు ఎంపీటీసీ సభ్యులు హాజీవ్ అలీ నాగార్జున నగేష్ రాజేష్ రాజా రంగరాజు భాస్కర్ ఆది అభిలాష్ సురేష్ జనసేన నాయకులు సురేష్ చిరంజీవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సన్మానం చేసిన ఉపాధ్యాయులు



**డి. హీరేహాళ్, మేజర్ న్యూస్ :** డి హీరేహాళ్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపులో 484/500 సాధించిన కే కీర్తిక రాష్ట్రస్థాయిలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థిని కీర్తిని విద్యాలయ ఇంచార్జి ఎస్ఓ సురేఖ, ఉపాధ్యాయుని లు తారా దేవి, పద్మజ, గిరిజ, తారా దేవి కేశమ్మ, వరలక్ష్మి, తదితరులు విద్యార్థినిని సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సురేఖ తారా దేవి పద్మజ గిరిజ వరలక్ష్మి మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ పాఠశాలలో కీర్తిక అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో అతిగా మార్కులు తెచ్చుకుని, కస్తూర్బా గాంధీ కళాశాలకు కీర్తి ప్రతిష్ట తెచ్చిందని ఆమె కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు అందరూ కలిసి కీర్తి కి ఘన సన్మానం చేశారు.

## బస్సు ప్రమాద బాధితులను
## ఆసుపత్రికి తరలించిన అమిలినేని యశ్వంత్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మల్లికార్జునపల్లి వద్ద బస్సు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు తనయుడు అమిలినేని యశ్వంత్ చౌదరి హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకుని బస్సులో 50మంది ప్రయాణికులు ఉన్నట్లు అందులో గాయపడిన 20 మంది బాధితులను తన వాహనాలతో పాటు ఆటోల్లో ఆసుపత్రికి తరలించారు. తిరిగి ఆసుపత్రికి చేరుకుని గాయపడిన వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని, తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## తిరుపతి అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులుగా
# కాయగూరల లక్ష్మీపతి...



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ నాయకులు, రాజకీయంగా సుదీర్ఘ అనుభవం కలిగిన కాయగూరల లక్ష్మి పతికి జనసేన పార్టీ క్రియాశీలక బాధ్యతలు అప్పగించింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ పోటీ చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎన్నికల పరిశీలకులను నియమించింది. అనంతపురం కు చెందిన కాయగూరల లక్ష్మీపతిని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుగా నియమిస్తూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, జనసేన, టిడిపి, బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాస్ విజయానికి కృషి చేస్తానని కాయగూరల లక్ష్మీపతి పేర్కొన్నారు.

## పెన్నహోబిలం క్షేత్రంలో
# ఆధిపత్య పోరు..

▸▸ మొదటి పేజీ తరువాయి



భక్తులకు ఆకర్షణగా ఉగ్ర నరసింహ స్వామి



వినియోగంలో లేక దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్న బయో టాయిలెట్స్

ద్వారా బహిర్గతం కావడంతో ఎన్నడూ లేని అపకీర్తిని ఆలయం మూట గట్టుకుందని ప్రధాన అర్చకులు ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి అవినీతి చర్యలను భరించలేని అర్చకులు స్వామివారికి సేవలందించలేనని, సెలవు పెట్టి దూరంగా ఉండడమే నయమని కొందరి పెద్దలతో తన ఆవేదనను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కనీస అనుభవం లేని గుత్తేదారు నూతన రథం తయారీ టెండర్ దక్కించు కోవడంతో నిర్ణీత కాల వ్యవధిలో నూతన బ్రహ్మరథం తయారీ సాధ్య మా అన్న అనుమానాలను రథం తయారీకి విరాళాలు సమర్పించిన భక్తులు, దాతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం జరిగే ప్రతి అభివృద్ధి పని వారికి ఉపయుక్తంగా లేకపోవ డంతో, ఆలయ అధికారి సదరు గుత్తేదారుతో కుమ్మక్కై అందిన కాటికి తమ జేబులు నింపుకోవడంలో నిమగ్నమై నట్లు తేటతెల్లమవు తోంది. దేవదాయ శాఖ అధికారులు ఆలయ నిధులను అడ్డదారుల్లో బొక్కేస్తుంటే భక్తులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు భక్తుల పేరుతో రూ. 8లక్షల ఆలయ నిధు లు ఖర్చు చేసి గతంలో నిర్మించిన బయో టాయిలెట్స్ ఎందుకు పనికి రాకుండా నిరుపయోగంగా దర్శనమి వ్వడమే వారి అవినీతి తంతుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఆలయంలో స్వామివారి లడ్డు ప్రసాదం విక్రయాల్లో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారి పట్ల భక్తులు, దాతలు పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వ్యక్తం చేస్తున్న జిల్లా దేవదాయ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని, కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ జరిగే అవినీతి తంతులో వారి వాటా ఎంతో అన్న అనుమానాల పట్ల భక్తజనం బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి దేవదాయ శాఖ అధికారులు క్షేత్రంలో జరిగే అవినీతి తంతుపై సత్వర విచారణ జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యావన్మంది భక్తాదులు కోరుతున్నారు.

## కూటమి పార్టీలకు బుద్ధి చెబుదాం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లా డుతూ కదిరి నియోజ కవర్గ అభివృద్ధికి ఏం చేయాలన్న స్పష్టమైన ప్రణాళికలు మాకు ఉన్నాయని, ఈ విషయంపై టిడిపి నాయ కులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కదిరిలో వారు గెలిచినప్పుడు చేసింది చెప్పుకోలేక మంత్రి పెద్దిరెడ్డితో పాటు మా పార్టీ పైన అక్కసు వెళ్ళగకుతు న్నట్లు ఆరోపించారు. రెండు నాలుగుల దోర ని కలిగిన చంద్రబాబు తో పాటు వారి పార్టీ నాయకులు మోడీ అవసరం ఉంటే ఆయనే ఆదర్శమం టారు. బిజెపితో కలిసి ఉంటే అమిత్ షా కాళ్లు పట్టుకోవడానికి సిద్ధపడతారు. విడి పోతే వాళ్ల కార్లపై రాళ్లు వేయడానికి వెనుకాడరన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్ని నా రాష్ట్ర ప్రజలు జగన్ వైపే ఉన్నారన్నది సత్యం. ప్రచారంలో అడుగడుగునా స్వాగ తం పలుకుతూ మమ్మ ల్ని ఆదరిస్తున్న తీరు చూసి వారి మతి భ్రమించిందన్నది వాస్తమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ భాషా, హిం దూపురం పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వజ్రభాస్కర్ రెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, కన్వీనర్ ఫయాజ్, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి, వివే కానంద రెడ్డి, సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సురేంద్రరెడ్డి, కుర్లి శివారెడ్డి, సర్పంచులు పతినాయుడు, ఆది శంకర, శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ జయంతి భాయి స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 16 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్
### రూ.1,16,260లు నగదు స్వాధీనం



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనుమాపురం గ్రామం శివారులో పేకాట ఆడుతున్న 16 మంది పేకాట రాయలను పట్టుకొని వారి వద్ద రూ. 1,16,260ల నగదు, 14 ద్విచక్ర వాహనాలు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాలు ఇలా... అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ బాబు, అర్బన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు డి హీరేహాళ్ పోలీస్ బృందం పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకొని వారి స్థావరాలకు వెళ్లి అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. హనుమాపురం గ్రామ శివారులో విచ్చలవిడిగా పేకాట రాయలు ప్రతి దినం పేకాట ఆడుతున్న సమాచారాన్ని సేకరించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వారి బృందం 16 మంది పేకాట రాయలను పట్టుకుని, వారి వద్ద నగదు స్వాధీనం చేసుకుని వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వీరందరూ హనుమాపురం మురడి గొడిసెలపల్లి గ్రామాలకు చెందినవారుగా ఎస్ఐ తెలిపారు. అనంతరం ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని మద్యం ఇసుక పేకాట తదితర చట్ట విరుద్ధ కార్యకలాపాలు చేపడితే ఉక్కు పాదం మోస్తామని హెచ్చరించారు.

## ఆసుపత్రిలో దొంగలు పడ్డారు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన అధికారి కార్యాలయంలో ఉండే అత్యంత విలువైన 63 ఇంచుల టీవీని గుర్తు తెలియని దుండగులు అపహరించుకుని వెళ్ళిపోయారు. దీని విలువ దాదాపుగా రెండున్నర లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీనిపై సర్వత్రా అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం ప్రజల సందడి సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణ సీసీ కెమెరాలు ఇతర వ్యవహారాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోకి దొంగలు ఎలా వచ్చారు, అంత పెద్దగా ఉన్న వస్తువును ఎలా అపహరించుకుని వెళ్లారు అనేది అత్యంత పెద్ద ప్రశ్న. దీనికి ప్రధాన కారణంగా అక్కడ పనిచేసే సిబ్బంది ఈ వ్యవహారానికి తెర లేపారా? అనే అనుమానం కూడా కలుగుతుంది. ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉంది, ఎలా దీనిని చక్కబట్టారు, ఉన్నతాధికారుల కనుసన్నలలోనే ఈ వ్యవహారం కొనసాగిందా, లేక ఎవరైనా ఇతర వ్యక్తులు ఇందులో ప్రమేయంగా వ్యవహరించారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 120 మంది సెక్యూరిటీ సిబ్బంది, అత్యుత్తమ జెడ్ కేటగిరీ వంటి సూపర్వైజర్లు నిత్యం పర్యవేక్షించే ప్రధాన సూపర్వైజర్లు.. ఇంత తతంగం ఉన్నప్పటికీ టీవీని ఎలా తీసుకెళ్లారు అనేది జవాబు లేని ప్రశ్నగా మారిపోయింది.

### ఇంటి దొంగల పనేనా?

ప్రభుత్వ సర్వజనసుపత్రిలో టీవీ అపహరణకు సంబంధించి అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బంది ప్రమేయం లేకుండా సెక్యూరిటీ సిబ్బంది ప్రమేయం తీసుకోకుండా ఆసుపత్రిలోని ఏ ఒక్క అంశాన్ని కూడా బయటికి తీసుకుని వెళ్లలేరు. అలాంటి వ్యవహారంలో ఎవ్వరి కంట పడకుండా ఎలాంటి అనుమానం రాకుండా భారీ టీవీని ఎలా ఎత్తుకెళ్లారనేది అనుమానంగా మారింది. దీనికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించే సిబ్బంది లేక సెక్యూరిటీ సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించారా? అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారి సహకారం లేనిదే ఈ మొత్తం వ్యవహారం చక్కబెట్టేందుకు అవకాశం లేదు. దీంతో వారిపై పెద్ద ఎత్తున అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం బయటికి రాకుండా పూర్తిగా తొక్కిపెట్టారు. ఇప్పటివరకు ఎవరికీ దీనిపై సమాచారం కూడా అందించకుండా కేవలం గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారాన్ని నడుపుతున్నారు. దీంతో ఈ వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేయాలని పలువురు కోరుతున్నారు.

## వన్నూరుస్వామి ఉరుసులో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వన్నూ రు స్వామి ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో వన్నూరు స్వామి ఉరుసు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మెట్టు గోవిం దరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మురడి ఆంజనేయస్వామి ధర్మకర్త పద్మనాభరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, హనుమాపురం హను మంత రెడ్డి, అంజిరెడ్డి, వన్నారెడ్డి, ప్రజలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సూపర్ సిక్స్ పథకాలతో
# మహిళలకు ఆర్థిక చేయూత

**ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె చరిత, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు కష్టాలు తప్ప ఆర్థిక చేయూత లభించలేదని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వస్తే ఇప్పటికే విడుదల చేసిన మేనిఫెస్టోలో మహాశక్తి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతతో పాటు వారు స్వశక్తితో తమ కుటుంబాలను జీవనం సాగించగలరని అందుకు మనకు ఉన్న ఒకే ఒక్క ఆయుధం ఓటు మాత్రమేనని దాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని మే 13 వ తారీకున ఓటు రూపంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపిలోకి కొనసాగుతున్న వలసల పరంపర



▸▸ మొదటి పేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మంచి చేసి ఉంటే.. మీ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నిక ల్లోపు ఇంకా వలసలు ఉంటా యన్నారు. గతంలో వైసీపీని గెలిపించి తప్పుచేశామన్న భావనలో ఆ పార్టీ శ్రేణులు ఉన్నారన్నారు. అందుకే ఈ స్థాయిలో టీడీపీలోకి చేరికలు ఉన్నాయని శ్రీరామ్ అన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి... రాప్తాడు నుంచి బుల్లె పెద్ద ఉజ్జినప్ప, బుల్లె చిన్న ఉజ్జినప్ప, బుల్లె పెద్దయ్య, బుల్లె నారాయణస్వామి, బులకొండ నారాయణ స్వామి, బులకొండ వెంకట్రాముడు, గంజి కొండయ్య, తలారి కాటమయ్య, మరియు చెన్నేకొత్తపల్లి మండలం, పులేటిపల్లి పంచాయతీ, కోటంపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలైన కే.మహేంద్ర, కే.నాగభూషణ, ఎస్. చిరంజీవి తదితరులు ఉన్నారు. అలాగే కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన రామమోహన్, నారాయణమ్మ , చౌడేశ్వరమ్మ, రామగిరి మండలం, కొండాపురం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు హరిజన మారుతి, హరిజన తిప్పన్న తదితరులు ఉన్నారు.

## మామ గెలుపే లక్ష్యంగా..

### మేనల్లుడు వీరాజ్ రెడ్డి ప్రచారం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి మేనమామ జేసి అస్మిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మేనల్లుడు దీపక్ రెడ్డి తనయుడు విరాజ్ రెడ్డి శుక్రవారం తాడపత్రి పట్టణంలోని మెయిన్ బజార్ లో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రజలను ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రజల యోగక్షేమాల ను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ లను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు పాల్గొన్నారు.

## 28న సీఎం జగన్ తాడిపత్రికి రాక

**పర్యటన ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కార్యకర్తలకు పిలుపు**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 28 షెడ్యూల్డ్ పేర్కొన్న విధంగా తాడిపత్రి పట్టణంలో పర్యటిస్తున్నట్లు ఖరారైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి నాయకులకు,కార్యకర్తలకు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ విషయంపై తన కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు ప్రజలు జగనన్నను తాడిపత్రి పట్టణానికి ఘన స్వాగతం పలకడానికి భారీ ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.





### ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే
# తమ ప్రధాన బాధ్యత

**గ్రామాలలో అభివృద్ధితో రూపురేఖలు మారుస్తాం**

**ప్రజలు ఆలోచించి ఓటు వేయండి.. మాజీ మంత్రి పరిటాల సునీత**

**గతంలో చేసిన తప్పు మళ్లీ చేయవద్దు.. బి.కే. పార్థసారథి**

**అనంతపురం రూరల్ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం**

**15 కుటుంబాలు వైకాపా నుంచి టీడీపీలో చేరిక**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు.. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమిదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలోని ప్రజాశక్తి కాలనీ, బీజేపీ కాలనీ, కళావతమ్మ కాలనీ, కక్కలపల్లి, కాట్నేకాలువ గ్రామాల్లో పర్యటించారు. ఈ ప్రచారంలో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె పార్థసారథి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గ్రామాల్లో రోడ్ షోలు, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో మీ గ్రామంలో ఏం అభివృద్ధి జరిగింది.. అదే తెలుగుదేశం పార్టీలో ఎలా అభివృద్ధి జరిగిందన్నది వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఏఏ కార్యక్రమాలు చేపట్టామన్నది వివరించారు. వైసీపీ వచ్చినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి మర్చిపోయారని.. గతంలో మీరు ఓటు వేసినందుకు బాధపడుతున్న విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే బాబు సూపర్ సిక్స్ పథకాలతో పాటు బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి కలసి మరిన్ని పథకాలు తీసుకొస్తామన్నారు. ఈ ప్రభుత్వంలో లాగా పార్టీలు, కులాలు అంటూ చూడమని.. కచ్చితంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే చంద్రబాబుకు ఓటు వేయాలని సునీత అన్నారు. ఈ సందర్భంగా 15కుటుంబాలవారు వైకాపా నుంచి టిడిపిలో చేరగా వారికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

**మరోసారి ఆ తప్పు చేయవద్దు.. బీకే పార్థసారథి**

గత ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి ఎంత తప్పు చేశారన్నది మీరే ఆలోచించుకోవాలని మరోసారి అలాంటి తప్పు చేయవద్దని పార్థసారథి అన్నారు. ఈ అరాచక పాలన మరోసారి వస్తే ప్రజలు తట్టుకోలేరన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కచ్చితంగా ఈసారి టీడీపీ అధికారంలోకి వచ్చాక.. కేంద్ర సహకారంతో గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు తెస్తామన్నారు. మీరు మమ్మల్ని ధైర్యంగా అడిగి పనులు చేయించుకునే హక్కు ఉంటుందన్నారు. ప్రతి గ్రామానికి కేంద్రం నిధులు తీసుకునిరావాలన్న లక్ష్యంతో తాను ఉన్నానని.. అందుకే మీ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేయాలన్నారు. పరిటాల సునీతమ్మను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి అయిన నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల ప్రచారంలో పరిటాల కుటుంబ సభ్యులు

**ఆకుతోటపల్లిలో పరిటాల రవి సోదరి, చిన్నకోడలు ప్రచారం**

**ప్రజల నుంచి విశేష స్పందన**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబం ప్రచారంలో వేగం పెంచింది. ఓ వైపు సునీత, మరో వైపు శ్రీరామ్ తో పాటు ఇంకోవైపు వారి కుటుంబ సభ్యులు కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం.. పరిటాల రవి సోదరి ఉష, చిన్న కోడలు తేజశ్వి అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి పంచాయతీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కాలనీల్లో వీరికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల నుంచి విశేష స్పందన కనిపిస్తోందన్నారు. వారంతా ఈ పథకాలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో చాలా మందికి అర్హత ఉన్నా పథకాలు అందడం లేదనే ఆవేదన వారిలో ఉందన్నారు. గతంలో సునీతమ్మ చేసిన అభివృద్ధి గురించి కూడా వారు చెబుతున్నారన్నారు. అందుకే ఈసారి కచ్చితంగా సునీతమ్మను ఎమ్మెల్యే చేసుకునేందుకు చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

## భర్త గెలుపు కోసం విస్తృత ప్రచారం చేపట్టిన.. కాలవ విజయలక్ష్మి

**మారమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేసిన కాలువ విజయలక్ష్మి**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కాలువ శ్రీనివాసులు సతీమణి కాలువ విజయలక్ష్మి భర్తను గెలిపించడానికి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. మండల పరిధిలోని మడేనహళ్లి గ్రామంలో మారమ్మ దేవి ఆలయంలో కాల్వ విజయలక్ష్మి ప్రత్యేక పూజలు చేసి, ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలువ విజయలక్ష్మి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రజలు పనులు లేక ఒక్క రాష్ట్రాలకు వలస వెళుతున్నారని, రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి నోచుకోక వెనకబడి ఉందని, ఇక్కడ జీవన ఉపాధి లేక కర్ణాటక రాష్ట్రాలకు ప్రజలు, మహిళలు, కూలి పని చేసుకుని జీవనం గడపడానికి పక్క రాష్ట్రాలకు పోవడం బాధాకరమన్నారు. రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి కాలువ శ్రీనివాసులను గెలిపించి అభివృద్ధి నోచుకోవాలని మడేనహళ్లి పంచాయతీ ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులను, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీను అధికారంలోకి తేవడానికి ప్రజలు శక్తివంచనీయ లేకుండా గెలిపించడానికి తోడ్పడడంతో నియోజకవర్గ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, నాగలి రాజు, మడనల్లి మాజీ సర్పంచ్ హనుమంతు, తెలుగుదేశం నాయకులు మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థి సురేంద్రన్నపై నమ్మకంతోనే పార్టీలో చేరుతున్నాం

**వైసీపీ నుంచి టీడీపీలో చేరిన లాయర్ బోయదేవేంద్ర**

**ఆయనతో పాటు పలువురు న్యాయవాదులు, 52 కుటుంబాలు చేరిక**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం తూర్పు కోడిపల్లి గ్రామం వైసీపీ పార్టీకి చెందిన చెందిన బోయ లాయర్ దేవేంద్ర, పలువురు లాయర్లు, దేవేంద్ర అనుచరులు తూర్పు కోడిపల్లికి చెందిన 21 కుటుంబాలు, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ మారేంపల్లికి చెందిన 31 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి మద్దతుగా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

## ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర ఎస్సి రిజర్వు నియోజక వర్గం నుండి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడంలో భాగంగా అభ్యర్థులు దరఖా స్తు చేసుకున్న నామినేషన్లను శుక్రవారం పరిశీలన అనంత రం వివిధ కారణాలతో 6 మంది అభ్యర్థుల నామినేషన్ తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్ ప్రకటించారు. కాగా అభ్యర్థుల నామినేషన్ పత్రా లు ఈనెల 18 నుండి స్వీకరించడం మొదలుపెట్టి 25 వరకు తీసుకోగా వివిధ పార్టీల నుండి స్వతంత్ర అభ్యర్థులు మొత్తంగా 22 మంది దాఖలు చేసుకున్నట్లు అని తెలిపారు.శుక్రవారం తాము చేపట్టిన నామినేషన్ల పరిశీలనలో భాగంగా 6 మంది అభ్యర్థుల నామినే షన్లు వివిధ కరణాలతో తిరస్కరించినట్లు ఆయన తెలిపారు.ఇందులో టిడిపి కి సంబంధించిన అభ్యర్థులు ఎం ఇ సునీల్ కుమార్,ఎం మంజునాథ్ ,వైసీపీకి చెందిన తిప్పేస్వామి, సమజ్వాది పార్టీ తరపున ఏ కిష్టప్ప, స్వతంత్ర అభ్యర్థులు ఎస్ .సునీల్ కుమార్, నరసింహమూర్తి లకు చెందిన నామినేషన్లు తిరస్కరించా మని పేర్కొన్నారు.

## కుష్టు వ్యాధిపై సర్వే చేపట్టండి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు కుష్టు వ్యాధి విభాగం జిల్లా అధికారి డా అనుపమ జేమ్స్ అధ్యక్షతన జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లకు నెలవారీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్టి వ్యాధిగ్రస్తులను సర్వే ద్వారా కొత్త కేసులను గుర్తించాలని ప్రతి ఒక్క కేసును తొలిదశలోనే గుర్తించడం వల్ల. అంగవైకల్యం నుంచి రక్షించవచ్చని తెలిపారు. అలాగే కుష్ఠ వ్యాధి గురించి ప్రజలకు ఉన్న అనుమానాలు అపోహలు ను అవగాహనా కార్యక్రమాలు ద్వారా తొలగించాలని తెలిపారు. ముక్యంగా కుష్ఠ వ్యాధి అతి సాధారణ మైనదని. కుష్ఠ వ్యాధి ఏ దశలో వున్నా 6 నెలలు , లేదా 12 నెలలు. బహుళ ఔసుధ చికిత్సతో నయమతుందని తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు మందులు ఉచితంగా లభిస్తా వని తెలిపారు. ఈ సమావేశం నందు సిబ్బంది డా శివారెడ్డి , పారామెడికల్. అధికారి. నాగన్న , హెచ్ ఈ ఓ. సత్యనారాయణ , పారామెడికల్ అధికారులు సూర్యప్రకాష్ రెడ్డి , రాముడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే మా తొలిఓటు

**- వైసీపీలో చేరిన రూరల్ పంచాయతీ యువకులు**

**- సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అనంత..**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ పంచాయతీకి చెందిన పలువురు యువకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో ఆయన స్వగృహం వద్ద వైసీపీ కండువాలు వేసుకున్నారు. కొత్తగా ఓటర్లుగా మారిన తాము రానున్న ఎన్నికల్లో వైసీపీకే ఓటు వేస్తామని యువకులు తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన బాగుందని, అనంతపురంలో అభివృద్ధి బాగా జరుగుతోందన్నారు. అందుకోసమే తాము ఈ ఎన్నికల్లో సైనికుల్లా పని చేసి వైసీపీ విజయానికి కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో యువకులు రాజసింహ, శివప్రసాద్, మురళి, మారుతి, మహి, శ్రీరాం, రియాజ్, ఇలియాజ్, భార్గవ్, శశికాంత్, లక్ష్మణ్ ఉన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్ ఉన్నారు.

## కాంగ్రెస్ "మల్లి" రావాలి..

**- అనంతలో విస్తృతంగా భారత్ కూటమి అభ్యర్థుల ప్రచారం**

**- స్వచ్ఛందంగా చేరుతున్న మైనారిటీలు**



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలకు మరి ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోనీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, సిపిఎం, సీపీఐ కలయికతో భారత్ కూటమి పార్టీగా అభ్యర్థులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా షర్మిళ పగ్గాలు చేపట్టిన తర్వాత తనదైన రీతిలో ప్రతి ప్రచారంలోనూ తన వాయిస్ వినిపిస్తూ వచ్చింది. షర్మిల చేపడుతున్న ప్రచారం నిజంగానే భారత్ కూటమి అభ్యర్థులలో కొత్త జోష్ నింపిందనే చెప్పవచ్చు. ఇక అనంతపురం విషయానికి వస్తే.. అనంతపురం ఎంపీ అభ్యర్థిగా వజ్జల మల్లికార్జున, అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జాఫర్ తమదైన రీతిలో ప్రజల్లోకి వెళ్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం భారత్ కూటమి పార్టీ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి వజ్జల మల్లికార్జున కు మంచి స్పందన లభించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించగా మైనార్టీలు స్వచ్ఛందంగా పాల్గొంటూ తమ మద్దతు తెలియజేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొంటున్నారు.

## అట్టహాసంగా గుమ్మనూరు జయరాం రోడ్డు షో



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలో గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం రోడ్డు షో అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని ఎద్దులపల్లిరోడ్డు, బీసీసీ రోడ్డు, మెయిన్ బజార్, పామిడమ్మ వీధి, కాగితాల వీధి, ఉట్లమాను వీధి, పోతురాజు కట్ట మీధుగా శుక్రవారం సాయంత్రం రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని ప్రజల ప్రశాంతతకు విఘాతం కల్గిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. వ్యాపారులకు అండగా ఉంటానని అభయమిచ్చారు. వ్యాపారస్తులు నిర్భయంగా ప్రశాంతంగా వ్యాపారాలు జరుపుకునేలా కృషి చేస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోనూ ఎలాంటి సహాయ సహకారమైనా అందిస్తామని భరోసానిచ్చారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే రూ. 4వేల పిం ఛను అందజేస్తామన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామన్నారు. సంక్షేమ పథకా లను సక్రమంగా అమలు చేసే సత్తా చంద్రబాబుకు ఉందన్నారు. వైఎస్ జగన్ అసమర్థ పాలనలో ఆంధ్ర రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయి వెనుకబడి పోయిందన్నారు. చంద్రబాబు సంక్షేమంలో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. వైసీపీ గెలుపే లక్ష్యంగా నైతిక విలువలను తుంగలో తొక్కి నీచరాజకీయాలకు తెరలేపిందంటూ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఐదేళ్లలో వైసీపీ చోటా నాయకుల ఆగడాలు అంతా ఇంతకాదని, వైసీపీ పథనంతోనే ప్రశాంతత సాధ్యపడుతుందని గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ వైవీఆర్..

**- మరోసారి వైవీఆర్‌ను ఆశీర్వదించండి - ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** గుంతకల్లు శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి అభివృద్ధికి కేరాఫ్ గా నిలిచారని మరోసారి వైవిఆర్ ను ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పలు కాలనీలలో శుక్రవారం సాయంత్రం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాన్ని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గతంలో కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజాప్రతినిధులు కనిపించే వారన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి అనునిత్యం ప్రజల్లోనే తిరుగుతూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును మరువకండి.. ఫ్యాను గుర్తుకే ఓటేయండని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి కోరారు. ప్రభుత్వం ఐదేళ్లుగా నవరత్నాలు ద్వారా బడుగు, బలహీన వర్గాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిందన్నారు. అలాగే మరెన్నో పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి తోడ్పాటుగా నిలిచిందన్నారు. పామిడి పట్టణంలో ఏ ప్రభుత్వంలోనూ చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి చేసి చూపించారన్నారు. అలాగే గత పాలకులు ప్రజలపై పన్నుల రూపంలో మోపిన ఆర్థికభారంను తగ్గించిన ఘతన ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డికే దక్కుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆయన సూచించారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం ఏర్పడితే మరింత అభివృద్ధి, అభ్యున్నతికి కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూధన్ రెడ్డి, సునీల్ రెడ్డి . వైసీపీ నాయకులు ఆర్ సీ వెంకట్రామిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అనుంపల్లి సూరి, రజాక్, చలపతి, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అంటేనే సామాన్యుడికి భరోసా : బండారు శ్రావణి శ్రీ

**- పేదల సంక్షేమానికి సూపర్ సిక్స్ పథకాలు... ముంటిమడుగు కేశవరెడ్డి**



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా సామాన్యునికి అండగా ఉంది వారికి భరోసా కల్పిస్తుందని టిడిపి జనసేన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆమె ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బండారు శ్రావణ శ్రీ మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కర పత్రం అందజేశారు. బాబు సూపర్ సిక్స్ పథకాలు. యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు లేదా నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి, స్కూల్ వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15000 ఆర్థిక సహాయం,ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ, ప్రతి మహిళకి నెలకి రూ.1500 ఆర్థిక సాయం, మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను చంద్రబాబు అమలు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముంటిమడుగు కేశవరెడ్డి అనంతపురం బీసీ సెల్ పార్లమెంటు అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య, గేట్ కృష్ణారెడ్డి మండల కన్వీనర్ బోలె పాండు, ఇల్లూరు రామాంజనేయులు , చల్లా నాగరాజు, గుత్తా హరి, బాలకృష్ణ, శాలిని, చిదంబరధర నాయకులు పాల్గొన్నారు.

## కత్రిమలలో గడ్డి వాముల దగ్ధం



పెద్దవడుగూరు, మేజర్ న్యూస్ పామిడి మండలంలోని కత్రిమల గ్రామంలో మూడు గడ్డివాములు శుక్రవారం అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు... కత్రిమల గ్రామానికి చెందిన వెంకట్రామిరెడ్డి, పెద్దన్న, ప్రతాప్ రెడ్డికి చెందిన గడ్డి వాములు ఉన్న ఫలంగా మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనతో సుమారు రూ. 1.5లక్ష నష్టం వాటిల్లినట్లు వాపోయారు. ప్రమాదానికి గల కారణా లు తెలియరాలేదు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశా రు. పశుగ్రాసం కాలిపోవడంతో రైతులు ఆవేదనను వ్యక్తంచేశారు.

# అభివృద్ధిలో పాతికేళ్లు వెనక్కు వెళ్ళిన రాష్ట్రం

**-బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అవినీతి అరాచక, అసమర్ధ అభివృద్ధి నిరోధక వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి లో పాతికేళ్లు వెనకకు వెళ్లిందని, అన్ని రాష్ట్రాలు అభి వృద్ధిలో పోటీ పడు తుండగా మన రాష్ట్రం వెనుకబాటుతనంలో ప్రగతి సాగిస్తోందని ధర్మవరం ఎన్డీఏ కూటమిలోని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దన్న వారిపల్లెలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ధర్మవ ర ం నియోజకవర్గ కూటమి బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్ర వారం మండల పరిధి లోని మల్లేపల్లి, తప్పెట వారి పల్లి, కొండగట్టుపల్లి, సాని వారి పల్లి తదితర పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఉధృతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా 5 సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఎటువంటి నూతన పరిశ్ర మలు, ఐటి ఆధారిత రంగాల, వ్యవసాయ రంగాలకు ఎటువంటి చేయూత ఇవ్వక పోవడం, ఉద్యోగాల భర్తీ చేయకపోవడం, ఉపాధి రంగాలకు సాయం అందించ కపోవడం, ఉత్పా దక రంగాలు కు ప్రోత్సా హాలు ఇవ్వకపో వడంతో రాష్ట్ర ఆదాయం పూర్తిగా దెబ్బతినిందన్నారు. ప్రతి గ్రామంలోనూ తీవ్ర తాగునీటి ఎద్దడి నెల కొని ఉందన్నారు. సరైన రహదారులు మౌలిక వసతులు చేపట్టలేదని, ఎన్డీఏ కూటమి అధికారంలో ఒక రాగానే జలజీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయినీరు అందిస్తామన్నారు. అవసరమైన చోట ట్యాంకులు నిర్మించి ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధినీటిని అందిస్తా మన్నారు. అధికారంలో రాగానే



భూమి కోల్పోయిన రైతులందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందిస్తా మన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ప్రజా సమస్య ల పరిష్కారం కోసం గ్రామాలలో గ్రామస భలు నిర్వహిస్తామని, ప్రజా సమస్యలను గుర్తించడం అర్హులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించడం గ్రామసభల ద్వారా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆదినారాయణ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ సామా జికవేత్త గడ్డం రాజ గోపాల్, మాజీ శాస నసభ్యులు పార్థసా రథి, టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు మనోహర్, రమేష్ బాబు, అశ్వత్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు, తుమ్మల సూరి, మండల ఉపాధ్యక్షులు సూర్య శేఖర రాజు, గోపాల్ రెడ్డి, కనుమ చంద్ర, పలు గ్రామాల చెందిన తెలుగుదేశం పార్టీ బిజెపి, జనసేన నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు, అంతకుమునుపు చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ప్రజలకు అందించే సంక్షేమ అభి వృద్ధి పథకాల గురించి ఇంటి ఇంట ప్రచారం నిర్వహించారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ డిఎస్పీ బాజీ జాన్ సైదా ఆధ్వర్యంలో గోరంట్ల పోలీసు స్టేషన్, ఇన్స్పెక్టరు, ఎం సుబ్బరాయుడు, సిబ్బంది, బిఎస్ఎఫ్ బెటాలియన్, ఇంచార్జీ ఆసిస్టంట్ కామండెంట్ అతు ఆధాని ఫియాజ్, బిఎస్ఎఫ్ – ఎస్ఐ అజయ్ కుమార్ మరియు వారి సిబ్బందితో పాటు, శుక్రవారం గోరంట్ల మండలంలో సమస్యాత్మక గ్రామాలు అయిన గౌనివారిపల్లి, సీనప్పల్లి, కొండాపురం, చలమయ్యగారిపల్లి, జక్కసముద్రం, పూలచెట్లపల్లి, కోరెవాం డ్లపల్లి ,బూడిలి వాండ్లపల్లి గ్రామాలలో కవాతు నిర్వహించి, ప్రజలం దరు తమ ఓటు హక్కుని స్వచ్ఛగా వినియోగిం చుకోవాలని తెలిపారు.

## 3నామినేషన్లు తిరస్కరణ

**- రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా నియోజకవర్గంలోని 4 మండలాలు తరపున 18 మంది నామినేషన్లు వేయడం జరిగిందని, ఇందులో మూడు నామి నేషన్లను తిరస్కరించబడిందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తిరస్క రించిన నామి నేషన్ లో బిజెపి పార్టీ బినామీగా వేసిన అంబటి సతీష్ కుమార్ నామినేషన్, ఆల్ ఇండియా కిషన్ జనతా పార్టీ గట్టు చైతన్య నామినేషన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎన్వీర నారాయణస్వామి నామినేషన్లు తిరస్కరించడం జరిగిందని తెలిపారు. ఈ తిరస్కరణ ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారం నిర్వహించడం జరిగిందన్నారు.



## పలు గ్రామాల్లో టిడిపి నాయకుల ప్రచారం



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం రెడ్డిపలి, గోనిమేకలపల్లి, పెద్దగువ్వలపల్లి, చిన్న గువ్వలపల్లి, ఆర్ కొట్టాల గ్రామం నందు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మని, ఎంపీ అభ్యర్థి బికె పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, సీనియర్ నాయకులు మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, సుబ్బరత్నమ్మ, చంద్రమౌళి, వెంకట్రాంరెడ్డి, శ్రీనాథ్ చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో నగదు లభ్యం

**- సీజ్ చేసిన వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ ములోని పలుచోట్ల ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారం వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట వై జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం చెన్నం పల్లి గ్రామానికి చెందిన నల్లపరెడ్డి వ్యక్తి వద్ద ఎటువంటి బిల్స్ లేకుండా లక్ష రూపాయలు కలిగి ఉండడం వలన, ఆ డబ్బును సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ వాహన తనిఖీలు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ఓబుల నరసింహులు, కాటమయ్యలు ఉన్నారు. అదేవిధంగా వాహన తనిఖీల్లో భాగంగా డిఎస్పి తో పాటు సీఐ, సిబ్బంది ఏఎస్ఐ భాష శివకుమార్ లు వాహన తనిఖీలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎర్రగుంట వై జంక్షన్ వద్ద నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలము కలువట్ల గ్రామానికి చెందిన గడ్డన్న గారి బాల కంచన్న 70 వేల రూపాయలు ఎటువంటి బిల్లులు లేకుండా నగదును తీసుకెళ్తున్నాడు. ఈ సందర్భంగా ఎన్నికల నియమం ప్రకారం ఆ నగదును సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఓటర్స్ కు డబ్బులు కానీ, మద్యం కానీ, ఏదైనా వస్తువులు కానీ పంపిణీ చేయు వారిపైన కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ఇటువంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## ముగిసిన నామినేషన్ల ఘట్టం

**-ధర్మవరం నుంచి 26 మంది నామినేషన్లు దాఖలు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగిసింది. ధర్మవరం నుంచి 26 మంది తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నామినేషన్లు ఈనెల 18 నుంచి ప్రారంభంగా 25వ తేదీతో ముగిసింది. ఇందులో బిజెపి తరపున సత్య కుమార్ యాదవ్, అంబటి సతీష్ కుమార్, వైసీపీ తరపున కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కాంగ్రెస్ తరపున రంగన్న అశ్వర్థ నారాయణ బిఎస్పీ తరపున సాకే వినయ్ కుమార్, నవతరం పార్టీ తరపున షేక్ అయాజ్, అఖిల భారత కిసాన్ జనతా పార్టీ తరపున గట్టు చైతన్య, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ తరపున ఎస్ వీరనారాయణ స్వామి, జై భీమ్రామ్ భారత్ పార్టీ తరపున ధారా శంకర్, నామినేషన్లు దాఖలు చేయగా స్వతంత్ర అభ్యర్థులుగా దాసరి కవిత, సూర్యనారాయణ, బిల్లే నరేంద్ర, బీరే సోమశేఖర్, నాగు రవీంద్రారెడ్డి, ఎం ఈశ్వర్ రెడ్డి, ఎం ధనుంజయ, ఇలియాజ్ మహమ్మద్ సయ్యద్, శ్రీరాముల నాయక్ లు నామినేషన్ దాఖలు చేశారు వీరిలో కొందరు రెండు సెట్లు చొప్పున అటు ప్రధాన పార్టీలు ఇటు స్వతంత్రులు కూడా నామినేషన్ దాఖలు చేయడం విశేషం.

## నేడు బీసీ గురుకులాల ప్రవేశ పరీక్ష..

**-విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలి..**

**-ఎగ్జామినేషన్ చీఫ్ అమీనా బేగం, ఓబులేసు**



**రామగిరి మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి నేడు కామన్ ఎంట్రెన్స్ పరీక్ష – 2024 నిర్వహించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నసనకోట బీసీ గురుకుల పాఠశాల చీఫ్ అమీనా బేగం మరియు పేరూరు గురుకుల పాఠశాల చీఫ్ ఓబులేసు తెలిపారు. వారు మాట్లాడుతూ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలని వారు సూచించారు. అలాగే నసనకోట గురుకుల పాఠశాలలో 630 మంది విద్యార్థులు, పేరూరు గురుకుల పాఠశాలలో 471 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయనున్నట్లు వారు తెలిపారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం మండలం ముచ్చురామి గ్రామానికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీ తీర్థ పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు సుధీర్ రెడ్డి,బిల్లే మురళి (వాలంటీర్) ,హరీష్,భాస్కర్,అదిశేషు,వెంకటరెడ్డి,స్థానిక పంచాయతీ నాయకులు కృష్ణ,మండల టీడీపీ నాయకులు భీమినేని విజయసారథి చౌదరి ఆధ్వర్యంలో,ధర్మవరం పరిటాల శ్రీరామ్ సమక్షంలో వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల లో ఉమ్మడి ఎన్ డి ఏ బి జె పి అసెంబ్లీ అభ్యర్థి కుమార్ యాదవ్ కమలం గుర్తుకు, హిందూపురం టిడిపి ఎంపీ అభ్యర్థి పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి అందులో మీరంతా కీలక పాత్ర పోషించాలని ఆయన పార్టీలోకి చేరిన వారికి సూచించారు.

## ట్రాక్టర్ ఢీకొని గృహిణి మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాలభైరవ దేవాలయం ముందువైపు టూవీలర్ లో వెళుతున్న జనార్ధన్, చింతా కామాక్షమ్మ లు దాదలూరు ఓ కుటుంబం శుభకార్యం మీద వెళు తున్నారు. కానీ అటువైపు నుండి కారు దాని వెనకాల ట్రాక్టర్ వస్తున్నాయి, ట్రాక్టర్ డ్రైవరు కారును క్రాసింగ్ చేయబోయి, గమనించకపోవడంతో మృతురాలు చింత కామాక్షమ్మ కు ట్రాక్టర్ ట్రాలీ తగిలి వెనుక చక్రముపై తలమీద వెళ్ళింది. దీంతో అక్కడికక్కడే ఆమె మృతి చెందింది. టూవీలర్లో డ్రైవింగ్ చేస్తున్న జనార్ధనకు ఎటువంటి గాయాలు తగలలేదు. వెనుక వైపు కూర్చున్న చింతా కామాక్షమ్మ (54 సంవత్సరాలు) మృతి చెందింది. ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ను అక్కడ వదిలి, పరారు అయ్యారు. ఘటనా స్థలానికి టూటౌన్ పోలీసులు చేరుకొని, జరిగిన ప్రమాదం యొక్క ఘటన తెలుసుకొని, ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం టూ టౌన్ సీఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## టిడిపిలోకి వైకాపా నేతలు..

మడకశిర మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి రాజు శుక్రవారం మండల పరిధిలోని చంద్రకచెర్ల గ్రామంలో ప్రారంబించారు. ప్రచారం చేపట్టిన తొలి రోజే చంద్ర కచర్ల పంచాయతీలో అపూర్వ ఆదరణ



లభించింది. ఈ నేపథంలోనే రాష్ట్ర ఉపాధ్య క్షుడుగుండుమల తిప్పేస్వామి, అభ్యర్థి రాజు సారథ్యంలో ఈ రెండు పంచాయ తీలక పరిధిలోని వైకాపా కు చెందిన గుడిసి హనుమంతప్ప, శంకరప్ప, ఓబులేశప్ప, లోకేష్, జగదీష్, రంగనాయక్, భరత్ నాయక్, శ్రీరామ్ నాయక్, ఆంజనేయులు, పోస్ట్ మాన్ నారాయణరెడ్డి, కనుమ్మ,లక్ష్మీ రంగేగౌడ్, రామంజప్ప, చంద్రప్ప ఈరప్ప, పార్వతమ్మ, చిక్కప్ప, సుశీలమ్మ, సునీతమ్మ, లక్ష్మీదేవి, బుల్లసముద్రం నుండి రాధాకృష్ణ ప్రభాకర్ మంజు లతో పాటు ఐదు కుటుంబాలు వైకాపాను వీడి టిడిపిలో చేరారు. వీరి రాకన పురస్కరించుకొని స్థానిక అధినేత గుండుమల, అభ్యర్థి రాజులు వైకాపా వీడి వచ్చిన వారికి పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## దుద్దుకుంట అపర్ణ రెడ్డికి హారతులతో స్వాగతం పలికిన మహిళలు

**– గ్రామాల ప్రజలను పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగించిన అపర్ణ రెడ్డి**



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణా రెడ్డి మండలంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తు న్నారు. ఎన్నికల ప్రచారంలో నిర్వహిస్తుండగా గ్రామాల మహిళలు హారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారు. శుక్రవారం మండలంలోని మసకవంకపల్లి, మూలప్ప గారి పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించగా గ్రామాల వాసులు ఘన స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్య ర్థించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని.. అభివృద్ధి చేయాల్సి ఉందని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్ అని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెక్క వారిపల్లిలో జోరుగా వైసిపి ఇంటింటా ప్రచారం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎగువ చెక్కవారిపల్లి, దిగువ చెక్కవారి పల్లి గ్రామాలలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కదిరి వైసిపి వైఎస్ ఆర్సిపి మాజీ సమ న్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, కదిరి వైఎస్ఆర్సీపీ మైనార్టీ నాయకులు సాదత్ అలీ ఖాన్ లతో పాటు మండల నాయ కుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ గెలిపించాలని కోరారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్ర అభివృద్ధితో పాటు, నియోజవర్గం అభివృ ద్ధి చెందుతుందన్నారు. పరిపాలనా దక్షత కలిగిన, జగనన్నను గెలిపిం చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీని వాసులు నాయుడు, సర్పంచ్ నాగరాజు, హేమంత్ కుమార్ నాయుడు, కదిరి నాయకులు అక్బర్, పోలం సిద్ధారెడ్డి, అశోక్, వర్ధన్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, ముస్తఫా, రెడ్డి పీరా, సూర్యనారాయణ, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి వాలంటీర్ చేరిక

హిందూపురం మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి హిందూపురం అభ్యర్థి నందమూరి బాలకృష్ణ హిందూపురం రూరల్ ప్రాంతాల్లో ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు బీరెపల్లి గ్రామ పంచాయితీ చిన్నగుడ్డంపల్లి గ్రామంలో వాలంటీర్ సుకన్య శ్రీనివాసులు బాలకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాలంటీర్ కు కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ అభివృద్ధి బాలయ్య తోనే సాధ్యం అని నమ్మి తెలుగుదేశం పార్టీలోకి చేర్యామన్నారు. కార్యక్రమంలో ఐటిడిపి పార్లమెంట్ అధ్యక్షులు రామాంజనేయులు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆది నారాయణ, బీరేపల్లీ పంచాయితీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి స్వంత గ్రామంలో 14 వైసీపీ కుటుంబాలు టిడిపి గూటికి..

**–ఆహ్వానించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి వైసీపీ ఎమ్మె ల్యే దుద్దేకుంట శ్రీధర్ రెడ్డి సొంత గ్రామంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ పాలన తో న్యాయం జరగదని భావించి స్థానిక ఎమ్మెల్యే తీరు తో విసిగిపోయిన పలు కుటుంబాలు వైసీపీని వీడి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో శుక్రవారం టీడీపీ కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. పాత బత్తల పల్లి పంచాయతీ నల్లశింగయ్యగారిపల్లి ఆగిశం సురేష్ బాబు, న్యాయవాది వీరనా రాయణ ఆధ్వర్యంలో 14 కుటుంబాలు టీడీపీ కండువా వేసుకోవడం జరిగింది. టిడిపి చేరిన వారిలో మాడిశెట్టి ప్రసాద్ , గోపాలం నాగరాజు , హుస్సేన్ బాషా, కలాం వలి వెంకటరమణప్ప ఆదినారాయణ, ఫిరోజ్, హైదర్ వలీ, మహేష్, గోపాలం హరిప్రసాద్, మస్తాన్, భాష, హరితో పాటు పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి పుట్టపర్తి నియోజక వర్గంలో టిడిపి గాలి వేస్తోందని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి జర గలేదని వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతా యని భావించే పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. అందరికీ న్యాయం చేస్తాం...మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టిడిపిలోకి రోజు రోజు కు వందల సంఖ్యలో వైసీపీ నుంచి జనం వస్తున్నారని అందరికీ న్యాయం చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, జగన్ పార్టీని ఇంటికి పంపాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అందరూ సమిష్టిగా పనిచేస్తే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో పలు వురు టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

## చంద్రన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షం..

**– సైకిల్ గుర్తుకు ఓటు వేయండి... రాష్ట్రాన్ని కాపాడండి – ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**నంబులపూలకుంట మేజర్ న్యూస్ :** చంద్రబాబు పాలనలోని రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, పేదల సంక్షేమానికి పాటు పడేది ఒక్క తెలుగు దేశం పార్టీ నేని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ధనియాని చెరువు పంచాయతీ లో సోమరాజు కుంట కోటిరెడ్డిపల్లి గ్రామాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచార కార్యక్రమానికి వస్తున్న కందికుంట వెంకట ప్రసాద్‌కి గ్రామ శివారులోని మహిళలు హారతుల పడుతూ ఘన స్వాగతం పలక గా నాయకులు, కార్యక ర్తలు, గ్రామస్తులు, పూలమాలలు వేసి శాలువలు కప్పి సన్మా నించి ఆహ్వానం పలికారు. ఇంటింటికి వెళ్లి మే 13న ఎన్నికలు జరగనున్నాయని ఆ ఎన్నికల్లో టిడిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను కదిరి ఎమ్మె ల్యేగా గెలిపిం చాలని ఓటర్లను కంది కుంట వెంకటప్రసాద్ అభ్య ర్థించారు. సంక్షేమ పథకాలకు రథసారథిగా పేరు గాంచిన చంద్ర బాబు ను మరోసారి గెలిపిం చుకొని రాష్ట్రంలో సంక్షేమ పాలన తీసుకొద్దామని పిలుపునిచ్చారు. మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో అన్ని వ్యవస్థలు నాశనం చేశారని, ఇక్కడ చూసిన మట్టి మాఫియా, సాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియా లే దర్శనమి స్తాయని, ఇలాంటి ముఖ్యమంత్రిని ఇంటికి పంపుదామని తెలిపారు. ఎన్ డి ఏ నువ్వు గెలిపించు కుంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఆ విషయాన్ని ప్రజలందరూ గ్రహిం చాలని సూచించారు. కదిరి నియోజకవర్గం పై తనకు సుదీర్ఘ అనుభవం ఉందని ఏ ప్రాంతంలో ఏ పరిశ్రమ తీసుకువస్తే పేదలకు లబ్ధి చేకూరుతుందో, పేదలకు ఏం చేస్తే వారు అభివృద్ధి చెందుతారు తనకు తెలుసు అన్నారు. అలాగే గ్రామాలకు రహదారులు కల్పించడంతోపాటు, కదిరి రాయచోటి రోడ్డు ను వేగవంతంగా పనులు పూర్తయ్యాల చర్యలు చేపడతామని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో రోడ్లు మంజూరు చేస్తే.. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు మేమే వేసినట్లు గొప్పలు చెప్పుకు న్నారని విమర్శిం చారు. అభివృద్ధి అంటేనే టిడిపి అని అలాంటి పార్టీని మనం అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్య త ఎంతైనా ఉందన్నా రు. వైసిపి నాయకులు ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ మీ వద్దకు వస్తారని.. వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని.. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వంక మద్ది నరసింహులు, సుధాకర్రెడ్డి, దండే రవిశంకర్, రమణారెడ్డి, హరి, అంజనప్ప నాయుడు, పంచాయతీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎంజేపి గురుకుల పాఠశాలల్లో
## నేడు 5 తరగతి ప్రవేశ పరీక్ష

**లేపాక్షి మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాలల 5వ తరగతి 2024-2025 వ సంవత్సరమునకు ప్రవేశ పరీక్ష 27.04.24.తేదిన అనగా శనివారం ఉదయం 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు జరుగుతుందని శ్రీ సత్య సాయి జిల్లా మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాలల కన్వీనర్ శ్రీ ప్రసాద్ శుక్రవారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు 9.00 గంటలకే పరీక్ష కేంద్రమునకు రావాలి అని తెలిపారు, శ్రీ సత్య సాయి జిల్లా యందు 11 కేంద్రాల నందు పరీక్ష జరుగునని, లేపాక్షి కేంద్రంలో 809 మంది విద్యార్థులు, టేకులోడు పరీక్ష కేంద్రంలో 682, నసనకోట యందు630, పేరూరు యందు 471, గుండుమల 365, గుడిబండ 361, రేగాటి పల్లి 293, బుక్కపట్నం 284, రొద్దం -1 యందు 192, రొద్దం-2 యందు145, బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ రాంనగర్ ధర్మవరం యందు150 మంది జిల్లా వ్యాప్తంగా 4382 మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

## కందికుంట సమక్షంలో పలువురు టిడిపిలోకి చేరిక

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి రూర ల్ మండ లంలోని కే కుంట్లపల్లికి చెందిన పలువురు శుక్రవారం సాయంత్రం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమ క్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించి కండువా వేసి అభినందన తెలియ జేశారు. పార్టీలోకి చేరిన వారిలో బి రామచంద్రారెడ్డి, కే. గోపీనాథ్ రెడ్డి, శివ ప్రసాద్, రామచంద్ర, చెన్నప్ప తో పాటు మరో 20 మంది దాకా ఉన్నారు. కార్యక్రమం లో మండల కన్వీనర్ చెన్నకేశవులు, మాజీ ఎంపీపీ చక్రవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# వాల్మీకుల సమస్యలు పరిష్కరిస్తాం

## – ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా వెనుకబడి దుర్భర జీవనం సాగిస్తున్న బోయ, వాల్మీకుల సమస్యలు పరిష్కారం, చట్టబద్ధంగా వారికి ప్రభుత్వం నుండి అందాల్సిన సౌకర్యాలు అందించ డానికి కృషి చేస్తానని శుక్రవారం మండల పరిధిలోని తిమ్మా నాయునిపాలెంలో బోయ వాల్మీకి సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ధర్మవరం బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చా రు. ప్రభుత్వ విధా నాలు, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో బోయ వాల్మీకులు మైదాన ప్రాంతంలో బీసీలుగా, ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీ జాబితాలో కొనసాగు తున్నారని, తద్వారా వాల్మీకులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి నోచుకొనలేకపోతున్నారని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ఉన్న బోయ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడా నికి తగు చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. సత్యపాల్ నివేదిక ప్రభుత్వానికి అంది స్తామన్నారు. గతంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితా లో చేర్చ డానికి శాసనసభలో తీర్మానం చేయడం జరిగిందని వాటిని పార్లమెంటు సైతం పంపడం జరిగింద న్నారు. ఇండియా కూటిమి అధికారంలోకి రాగానే బోయ వాల్మీ కుల సమస్యలు పరిష్కరించేలా రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీ జాబితాలో చేర్చేలా తీర్మానం చేసి పార్ల మెంటులో బిల్లు చేసేలా కృషి చేస్తామని దీనికై బీసీ కమిషన్ తోను చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దేశంలో పలు రాష్ట్రాలలో బోయ వాల్మీకులను ఎస్టీలుగా పరిగణిస్తు న్నారని ఈ సంద ర్భంగా ఆయన తెలి పారు. దశాబ్దాలుగా బోయ వాల్మీకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్క రిచ్చి వారికి అండగా ఉంటామన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చిన అనంతరం వారికి ప్రభు త్వ సంక్షేమ అభివృద్ధి పథకాలలో భాగస్వా మ్యం లభిస్తుంది అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా వాల్మీకి సేవాదళ్ యూత్ ప్రధాన కార్యదర్శి బాలచంద్ర, ధర్మవరం మాజీ ఎంపీపీ వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిలేటి, బొట్టు కిష్టప్ప, దొరిగల్లు పెదరాములు, సూరి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కూటమికి పట్టం కట్టండి – రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి

## – ఎన్డీయే కూటమి గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
గుంతకల్లు నియోజకవర్గ ప్రజలు సంక్షేమ కూటమికి పట్టం కట్టి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీయే కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఓటర్లకు పిలుపుని చ్చారు. ప్రతి ఓటరు భావితరాలను దృష్టిలో ఉంచు కొని ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు. పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాలులో శుక్రవారం జేసీ పవన్ రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి అనంతపురం పార్లమెంట్ ఎన్డీయే కూటమి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, టీడీపీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పత్తి హిమబిందు, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిరణ్ గౌడ్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరా మాట్లాడుతూ... ఎన్డీయే కూటమిపై వైసీపీ నాయకులు మైనార్టీలకు లేనిపోని అపోహలు సృష్టించి వారి పబ్బంగడుపుకోవాలని కుట్ర పన్నుతున్నార న్నారు. గుంతకల్లు నియోజకవర్గం లోని ఎన్నో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు ఎమ్మెల్యే వై వెంకట రామరెడ్డి అన్యాయం చేశారని, ముస్లిం మైనార్టీల కుటుంబాలను అండగా ఉంటానని గుంతకల్లు నియో జకవర్గం అసెంబ్లీ ఎన్డీయే కూటమి అభ్యర్థి గుమ్మ నూరు జయరాం భరోసానిచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే మండలానికి ఒకరిని ఇంచార్జును నియ మించి అందినకాడికి దోచుకోలేదా..? అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఐదుగురు ఎమ్మెల్యే లుగా చలామణి అవుతున్నారని ఆరోపించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి అంబికా మాట్లాడుతూ... గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామరెడ్డి ధనార్జనే ధ్యేయంగా పాలించారన్నారు. టీడీపీ హయాంలో గుత్తి, పామిడి పట్టణాలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు శాశ్విత తాగు నీటి పరిష్కారం కోసం దాదాపు రూ. 127కోట్లతో తాగునీటి ప్రాజెక్టును తీసుకువస్తే ఆ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించు కోలేదన్నారు. దీంతో గుత్తి పట్టణం, పల్లెల్లోని ప్రజలు తీవ్రతాగునీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. వారి దాహపు కేకలు వినిపించ లేదనా..? అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని పూర్తి చేసి ప్రజ లకు తాగు నీటిని సరఫరా అయ్యేలా తగిన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ఎంబీఏ చదివిన ఓ నిరు ద్యోగి కుటుంబ పోషణ కోసం కూరగాయల మండిలో కూరగాయలు మోయడం ఎంతో బాధించిందన్నారు. ప్రతి మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. అలాగే పార్లమెంట్ కేంద్రంలో సేవా కేంద్రంను స్థాపిస్తానని తెలిపారు. తదానంతరం జేసీ పవన్ రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజక వర్గాల్లో కలియతిరిగానన్నారు. సుమా రు 250 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం కొన్ని ప్లాంటులను మూసి వేసిం దన్నారు. ప్రతి టీడీపీ కార్యకర్త ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించేం దుకు సైనికుల్లా శ్రమిం చాలన్నారు. వైసీపీ ప్రభు త్వంపై గల ప్రతి వ్యతిరేఖ ఓటును ఒడిసి పట్టేందుకే కూటమి ఏర్పడిందన్నారు. గుంతకల్లు నియోజక వర్గంలో దెబ్బకు దెబ్బ.. కర్రకు కర్ర.. కత్తికి కత్తి.. గల నాయకుడు కావాలనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుమ్మనూరు జయరాంను నియమించారని తెలిపారు. జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి ఏ పార్టీ గుర్తించని విధంగా టీడీపీ జిల్లా అధ్యక్ష పదవిని వెంకటశివుడు యాదవ్కు కేటాయించిందన్నారు. యాదవులు ఎన్డీయేకూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోటీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరోసారి వైసీపీదే అధికారం..

## – వైసీపీని గెలిపించడానికి ప్రజలు సిద్ధమయ్యారు
## – ఓదులపల్లి గ్రామస్తులతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

తలుపుల, మేజర్ న్యూస్ :రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో సృష్టించబోతున్న ప్రభం జనం ఎలా ఉంటుం దోనని గురువారం తన నామినేషన్ కార్యక్ర మానికి హాజరైన జన ప్రభంజనంతోనే అర్థమయిపోయిందని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఓదులపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడు తూ తన నామినేషన్ కార్యక్రమానికి వందల సంఖ్యలో స్వచ్ఛం దంగా హాజరైన నియోజకవర్గ ప్రజలకు, ఓదులపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరికీ కృతజ్ఞ తలు తెలియజేస్తు న్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఓదు లపల్లి గ్రామస్థులకు ఏ అవసరం ఉన్న ఏ ఇబ్బందులు ఉన్న నన్ను సంప్రదిం చాలని.. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభం జనం సృష్టించబో తోందని ప్రతిపక్షాలతో సహా రాష్ట్రంలోనే ప్రజలందరికీ అర్థమైం దన్నారు.చంద్రబాబు మాయమాటలు నమ్మి 2014లో అధికారం ఇస్తే ఇచ్చిన హామీలలో రుణమాఫీతో సహా ఏది నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలందరిని మోసం చేశాడని ఆరోపించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ నెరవేర్చే మా నాయకుడు సీఎం జగనన్నకు తప్పుడు హామీలు ఇచ్చే చంద్ర బాబుకు మధ్య వ్యత్యాసం గమనించా లని కోరారు. ఈసారి నవరత్నాల కంటే రెండింతల మేలు చేసే మేనిఫెస్టో సీఎం జగనన్న విడుదల చేయబోతున్నారు. మాటల్లో తప్ప చేతల్లో చూపలేని టిడిపి అభ్యర్థి ఐదు సంవ త్సరాలు ఎమ్మెల్యేగా ఉండి ఏం చేశావని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ భాషా, హిందూ పురం పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, కన్వీనర్ ఫయాజ్, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి,



వివేకానంద రెడ్డి, సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సురేంద్రరెడ్డి, కుర్లి శివారెడ్డి, సర్పం చులు పతినాయుడు, ఆదిశంకర, శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ జయంతి భాయి, స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కూలిన భారీ చెట్టు..

## – తప్పిన పెను ప్రమాదం..
## – ఊపిరి పీల్చుకున్న ఆసుపత్రి వర్గాలు..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో భారీ చెట్టు ఒక్కసారిగా కూలింది. మధ్యాహ్నం సమయంలో పాత ఓపి ప్రాంతంలో భారీ చెట్టు కొమ్మలు విరిగిపడి ఒక్కసారిగా ఆసుపత్రి ప్రాంగణంలో అలజడి రేపాయి. గతంలో అక్కడ ఓపి నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ చెట్టు విరిగిపడి ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగి ఉండేదని అయితే ప్రస్తుతం ఓపి కేంద్రాన్ని మార్చడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రతి ఒక్కరు ఊపిరి పిలుచుకున్నారు. ఎలాంటి గాలులు ఈదురు గాలులు లేక పోయినా ఒక్కసారిగా చెట్టు కూలడంపై స్థానికులు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. ఏదైనా ప్రమాదం జరిగి ఉంటే పెద్ద ఎత్తున ప్రాణనష్టం చోటు చేసుకునే అవకాశం ఉండేదని స్థానికులు భావించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో అం దరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కేతిరెడ్డికి సరైన బీసీ మగాడొచ్చారంటున్నారు..

**-ఎవరికి పల్లకి మోయమని చెప్పుకునే చేనేతలకు ఇది తగునా**
**-బిజెపి అభ్యర్థికి వత్తాసు పలకడంపై కాంగ్రెస్ అభ్యర్థి ఆక్షేపణ**



**ధర్మవరం మేజర్ న్యూస్..** కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి సరైన మగాడు వచ్చాడని చేనేత వర్గాలు పేర్కొనడం విడ్డూరంగా ఉందని ధర్మవరం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి రంగన అశ్వర్ధ నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైసిపి ఎన్ డి ఏ కూటమిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల క్రితం చేనేతలంతా సమావేశమై చేనేత ఐక్యంగా ఉంటామని ఎవరికి పల్లకి మోయమని చెప్పిన నాయకులు తీర ఎన్నికలు రాగానే కేతిరెడ్డికి సరైన మగాడు వచ్చాడని అభ్యర్థికి పల్లకి మోసే ఎందుకు ముందుకు రావడం బాధాకరంగా ఉందన్నారు. ఇదేనా చేనేతల్లో ఐక్యత అంటూ ఆయన ప్రశ్నించారు. గత 56 సంవత్సరాల నుంచి ధర్మవరంలో బీసీలకు అవకాశం దక్కలేదని ఇప్పుడు సరైన సమయంలో సత్య కుమార్ యాదవ్ అభ్యర్థిగా రావడం పట్ల కొందరు సంతృప్తి వ్యక్తం చేయడం చూస్తుంటే చేనేతల్లో ఐక్యత ఎక్కడుందంటూ ఆయన ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా 2014, 2019లో పోటీ చేశానని మళ్లీ మూడోసారి 2024లో పోటీ చేస్తున్నానన్నారు. చేనేత కులానికి చెందిన తనను ఏ ఒక్కరైనా ఆదరించారా అంటూ ఆయన పేర్కొన్నారు. స్థానికుడే కాకుండా చేనేత వర్గానికి చెందిన తనను ఏనాడైనా ఆదరించకపోగా చిన్నచూపు చూపడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ధర్మవరంలో కాంగ్రెస్ విజయకేతన ఎగరేసి శాసనసభలో అగుడుకు పెట్టడం ఖాయమన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో అధిక ఓటర్లు ఉన్న చేనేతలు ఇతరులకు పల్లకీలు మోయడం మాని చేనేత వర్గానికి చెందిన అశ్వర్థ నారాయణ ను కాంగ్రెస్ పార్టీ తరపున గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న సిపిఐ ధర్మవరం కార్యదర్శి మధు, సిపిఎం నాయకులు ఎస్ హెచ్ భాష, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# అటు సైకో, ఇటు అవినీతి కళంకితుడిని ఇంటికి పంపుదాం

**-బిజెపి అభ్యర్థి సతీమణి ఓటర్లకు పిలుపు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** రాష్ట్రంలో సైకో జగన్ ధర్మవరంలో అవినీతి కళంకితుడిని ఇంటికి సాగనంపాల్సిన అవసరం ఆసన్నమైందని ఎన్ డి ఏ ఉమ్మడి బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని 18 వ వార్డులో ఇంటింటికి వెళ్లి వైసిపి అవినీతిపై ఓటర్లకు వివరించడంలో సక్సెస్ అయ్యారు. తనకున్న వాక్పటిమతో ఓటర్ల వద్దకు చొచ్చుకుపోవడంలో సఫలీకుతు లవుతున్నారు. అవార్డు టిడిపి ఇన్చార్జ్ కత్తుల బాబ్జి హిందూపురం పార్లమెంటు మహిళా కార్యదర్శి కత్తుల సునీత ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ ధర్మవరంలో అభివృద్ధి కావాలంటే తన భర్త సత్య కుమార్ కు ఓటు వేయాలని, అవినీతి దౌర్జన్యాలు కావాలంటే వైసీపీని ఆదరించాలని ఆమె ఓటర్ల వద్ద వెళ్లి వివరించానన్నారు. ఎక్కడ చూసినా ఎక్కడ ఓటర్లను కలిపిన ఈ దోపిడీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నామని అభివృద్ధిని కాంచించే సత్యకుమారును ఈసారి ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మాదే అంటూ ప్రజలు పేర్కొనడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ధర్మవరం ప్రజలు చూపుతున్న ఆదరణకు ముద్దుల అవుతున్నామని తాము ఇక్కడే ఉంటామని ఆమె ఓటర్లకు భరోసానిస్తున్నారు. అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ అనేక పథకాలు తెచ్చి ధర్మవరాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించే శక్తి సామర్థ్యాలు సత్య కుమార్ కి ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని అవి పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ముఖ్యంగా మహిళలను ఎంతో ఆకర్షించాయన్నారు. ఈ సూపర్ సిక్స్ పథకాలను పొందడానికి ఎప్పుడెప్పుడా అని ప్రజలు ఎదురుచూస్తున్నారంటే జగన్ ప్రభుత్వం పై ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో చెప్పగానే తెలుస్తోందన్నారు. ధర్మవరంలో చేనేత రంగం పై ఆధారపడి 80 శాతం మంది అన్ని కులాల వారు ఆధారపడి జీవిస్తున్నారు. అలాంటి రంగంలో ఆత్మహత్యలు లేని చేనేత రంగాన్ని చూడాలనేది ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటికే సత్య కుమార్ యాదవ్ చేనేతల అభివృద్ధికి ప్రణాళికను కూడా సిద్ధం చేశారంటే ఆయనకు చేనేత వృత్తుల పట్ల మమకారానికి నిదర్శనం అన్నారు. ఓటింగ్ కు కేవలం 16 రోజులు మాత్రమే గడువు ఉందని ప్రతి ఓటరుకు రెండు బ్యాలెట్ పేపర్లు ఇస్తారన్నారు. ఇందులో ఒక బ్యాలెట్ పేపర్లు కమలం గుర్తు మాత్రమే ఉంటుందని మరో బ్యాలెట్ లో సైకిల్ గుర్తు ఉంటుందన్నారు. ఈ రెండు గుర్తులకు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు, నిర్మల, కృష్ణ, షమీం, బీబీ, స్వర్ణలత, మున్ని, అఖిల, మీనాక్షి, మహేశ్వరి, చౌడమ్మ, పద్మావతి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**కోచింగ్ కోసం ఇన్ఫినిటీ**

# చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ చేయూత




**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామం హనుమంతరాయుడు, సునందమ్మ దంపతుల కుమార్తె అయిన శ్రీకీర్తి పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ సెలెక్ట్ అయినది. ఎలాగైనా పోలీస్ కావాలనే దృఢ సంకల్పంతో మెయిన్స్ కు ప్రిపేర్ అవుతోంది. స్నేహితుల సలహా మేరకు కాకినాడలో కోచింగ్ వెళ్ళాలనుకోంది. తండ్రి మరణించి ఏడాది అయిందని తను కోచింగ్ వెళ్లలేని స్థితిలో ఉన్నామని దాతలు ఎవరైనా ముందుకొస్తారని ఎదురు చూస్తున్న సమయంలో ఉపాధ్యాయులు గౌని పాతిరెడ్డి, జివి ఆంజినేయులు, ఉదయగిరి రాజారామ్, గూబనపల్లి మల్లికార్జున చొరవ తీసుకొని తమ వంతుగా రూ.20వేలు అందజేస్తూ అలాగే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా రూ.15,000ల చెక్ మొత్తం రూ.35,000లను శ్రీకీర్తి మరియు తన తల్లి సునందమ్మకి ఉదయగిరి రాజారామ్, పాతిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. 6 నెలలు కోచింగ్ భాధ్యతలు మొత్తం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ భరిస్తుందని శ్రీకీర్తికి భరోసా ఇచ్చి ఆమెలో ఆత్మ స్తైర్యాన్ని నింపి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గౌని పాతిరెడ్డి, ఉదయగిరి రాజారామ్, ఆంజినేయులు, మల్లికార్జున, ట్రస్ట్ వైస్ ఛైర్మెన్ సురేష్, ట్రెజరర్ అబ్దుల్ వాహబ్ ఖాన్, సభ్యులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో 3 నామినేషన్లు తిరస్కరణ

**-ప్రస్తుతం మిగిలింది 23 నామినేషన్లు**

**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం శాసనసభ అభ్యర్థిత్వానికి దాఖలు చేసిన నామినేషన్లు శుక్రవారం అధికారులు పరిశీలించగా 3నామినేషన్లను తిరస్కరిం చారు. ధర్మవరంలో 26నామినేషన్లు దాఖలు కాగా శుక్రవారం నామినేషన్లను పరిశీలించారు. ఇందులో వివిధ కారణాల వల్ల 3నామినేషన్లు తిరస్కరణకు గురి అయినట్లు ఎన్నికలు రిటర్నింగ్ అధికారి వెంకటశివరామిరెడ్డి తెలిపారు. ఇందులో బీజేపీ తరపున అంబటిసతీష్ కుమార్, ఆన్ఇండియా కిషన్జనతాపార్టీ గట్టు చైతన్య, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వీర నారాయణస్వామిలను నామినేషన్లను తిరస్కరించారు. ఎన్నికల నియమనిబంధనల ప్రకారం తిరష్కరించడం జరిగిం దన్నారు.

# ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి

**-25వ వార్డులో సత్య కుమార్ సతీమణి త్రివేణి ఇంటింటా ప్రచారం**



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రంలో దోపిడీ పాలనకు చరమగీతం పాడి ఎన్ డి ఏ అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎన్డీఏ బిజెపి ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని 25 వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించారు. అవార్డులో ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. హారతులు పట్టి ఆయా కాలనీలకు స్వాగతించారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ మీరిస్తున్న ఆతిథ్యం జీవితంలో మరిచిపోలేనిదన్నారు. అవార్డు ఇన్చార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో తమ వెంట నడవడం తమకే ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. మీ అందరి ఆదరణ చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో సత్య కుమార్ యాదవ్ సాదాసీదాతో కాకుండా బంపర్ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. ధర్మారం చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడమే ఒక ప్రత్యేక ప్రణాళికగా సత్య కుమార్ యాదవ్ ముందస్తుగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సత్య కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందగానే ధర్మవరం అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తూ అందరి మన్ననలు పొందడంలో ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సూరి చీమల రామాంజి, క్లస్టర్ రామాంజి, ఎస్ శ్రీనివాసులు, కందె గంగాధర్, పూజారి పోతలయ్య, కంది రామాంజి, అల్లా బకాష్, అంకన్న, రవి, జనార్ధన్, నారాయణస్వామి, చిరంజీవి, జయరాములు, లక్ష్మీపతి, చీమల సూరి, ఎల్ రాజు, ఆది కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయం

**-అభివృద్ధి చేసి చూపిస్తాం - ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నడింపల్లి పంచాయతీ, పోలేపల్లి, పెద్దబాబయ్య పల్లె, చాలకూరు, గుడ్డంపల్లి, గ్రామంలో ఎన్నికల ప్రచార కార్య క్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తామని టిడివి, బీజేపీ, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి కవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థిస్తున్న రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి అని అదే కోవలో పెనుగొండ నియోజకవర్గ వ్యాప్తంగా పరిశ్రమలు తదితర వాటి నెలకొల్పి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పిస్తామని వివరించారు. ప్రచారంలో భాగంగా పలు గ్రామాలలో ఇతర పార్టీల నుండి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారని వారిని సాదరంగా కండవాళ్ళతో ఎమ్మెల్యే అభ్యర్థి ఆహ్వానించారు. ప్రచార కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఉషశ్రీచరణ్




**రొద్దం, మేజర్ న్యూస్ :** శుక్రవారం పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల పరిధిలోని రాచూరు గ్రామంలో నిర్వహించిన వైసీపీ నాయకులు గొల్ల మూర్తి వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి ఉషాశ్రీచరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తిమ్మయ్య, అక్కులప్ప, ఎన్, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రష్యా దేశస్థుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రష్యా దేశస్థుడు డిమిట్రీ(50) చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. గురువారం ఉదయం అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అతను చేరాడు. అతనిని పరీక్షించిన వైద్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎంఎం వార్డుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. అతని వద్ద ఉన్న బ్యాగులో గంజాయి ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన వస్తువులు లభించినట్లు పెద్ద ఎత్తున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దుమారం రేగింది. వీటికి సంబంధించి పోలీసుల విచారణలో వివరాలు వెల్లడించాల్సి ఉంది. ఈ సంఘట నకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## అనంత రెడ్ డ్రాప్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత రెడ్ డ్రాప్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ ప్రధాన కార్యదర్శి శేఖర్ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం అనంత సర్వజన ఆస్పత్రిలో మజ్జిగ పంపిణీ చేశారు. ఆసుపత్రిలో రోగుల తరుపున బంధువులకు వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకొని ఉచిత మజ్జిగ పంపిణీ చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాజు, శేఖర్, సర్దార్, ఆనంద్,పవన్ సాయిగార్లు మరియు సహృదయ సేవా సమితి అధ్యక్షులు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన గొరిదిండ్ల, ముట్టాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్, గ్రామసభలు నిర్వహించారు. ఆత్మకూరు ఎస్సై మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో , ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. అనంతరం... కేంద్ర సాయుధ పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు.

## నేటి నుంచి విద్యార్థులకు ఉచిత యోగా శిక్షణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వివేకానంద యోగా కేంద్ర , అనంతపురం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యములో శనివారం ఉదయం 9 గ లకు అనంతపురం జిల్లా జడ్జి జి శ్రీనివాస్ వివేకానంద భవన్లో ప్రారంభిస్తారని అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ ప్రతి రోజు సమయం ఉదయం 7 గ ల నుండి 9 గ ల వరకు వేసవి సెలవులలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 1, రామ నగర్ ,2బి స్ న్ ల్ పెన్షనర్ భవన్, సోమనాథ్ నగర్, 3 సరస్వతీ విద్యా మందిర్ ,అశోక్ నగర్ , 4 వివేకానంద భవన్ 5 సి వి ర్ స్కూల్ ,కోవూరు నగర్ ,6 మంటిసోరి స్కూల్ ,గుత్తి రోడ్, ప్రత్యేకముగా రాష్ట్ర స్థాయి యోగాసనాలు పోటీ కొరకు శిక్షణ ఇవ్వబడును అని అధ్యక్షులు శ్రీ ఎం రాజా శేఖర్ రెడ్డి తెలియజేసారు. ఉచిత శిక్షణ ఆసక్తి వున్న విద్యార్థులు శని వారం అనగా 27 వ తేదీన ఉదయం 8.30గ ల కు వివేకానంద యోగ భవన్ లో శిబిరము ప్రారంభోత్సవం ( చర్చి స్కూల్ దగ్గర , షిరిడీ నగర్ ,రెవిన్యూ కాలనీ అనంతపూర్ ) కు వచ్చి మీ పేరు ను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కొరకు దివాకర్ ను మొబైల్ 99630 28694 లో సంప్రదించగలరు.

## జై భీమ్‌రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ ఆమోదం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జై భీమ్ రావ్ భారత్ పార్టీ నుండి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గట్టు రామాం జనేయులు నామినేషన్ శుక్రవారం ఎన్నికల అధికారుల పరిశీలనలో ఆమో దం పొందింది.దీంతో గట్టు రామాం జనేయులు శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవను న్నారు. ఇప్పటికే రామాంజనేయులు శింగనమల నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇక నామినేషన్ ఆమోదం పొందడంతో ఎన్నికల ప్రచారంలో మరింత స్పీడ్ పెంచనున్నారు. నియోజకవర్గం లోని ప్రతి మండలం ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పార్టీ మేనిఫెస్టో హామీలను వివరించి ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతానని రామాంజనేయులు తెలిపారు.

## అరాచక పాలన సాగిస్తున్న వైకాపాను సాగనంపుదాం

### – టిడిపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి ఎంఎస్ రాజు



మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అరాచక ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తు వస్తున్న వంటి వైకాపా ప్రభు త్వాన్ని కలిసి కట్టుగా సాగ నంపాల్సిన అవసరం ఎంతై నా ఉందని టిడిపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి ఎమ్మెస్ రాజు ప్రజల ఉద్దేశించి పిలుపిచ్చా రు. ఎన్నికల తొలి విడిత ప్రచారంలో భాగంగా శుక్ర వారం మండల పరిధిలోని చంద్రకచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార రథం పై నుండి అభ్యర్థి రాజు మాట్లాడుతూ నన్ను మీ కుటుంబ సభ్యుడిగా ఆదరిం చి, ఆశీర్వదించి ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో వైకాపా పాలనలో అవినీతి, అక్రమాలు ,ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. తమ బతుకు ల, బాగోగుల భవిష్యత్తును గుర్తెరిగి జరగబోయే ఎన్నిక ల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు, ఎంపీ అభ్యర్థిగా పార్థసారథి అన్నకు రెండు ఓట్లు టిడిపికి వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ సౌమ్యుడు, పోరాటయోధు డు అయినటువంటి ఎమ్మెస్ రాజును అభ్యర్థిగా అధినేత చంద్రబాబు పంపియడం నియోజకవర్గం ప్రజలకు శుభ పరిణామమని కితాబిచ్చా రు. జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెస్ రాజు ను, ఎంపీ అభ్యర్థి పార్థసారథిని వజ్రాయు ధమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. శుక్రవారం చేపట్టిన తొలి విడత ప్రచారం కార్యక్రమం చంద్రకచర్ల, గౌడనల్లి ,ఆర్ అనంతపురం, బుళ్ళసముద్రం,కల్లుమరి,సి కొడిగేపల్లి, హరే సముద్రం తదితర గ్రామ పంచాయతీలో నిర్వహించారు .ప్రచార కార్యక్రమంలో మడకశిర పట్టణ గ్రామీణ కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనా రాయణ,జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షుడు భక్తర్,జమ్మల బండ మాజీ సర్పంచ్ శ్రీనాథ్,జయరాం, పార్టీ సీరినియర్ నాయకులు కెపీకిష్ట, పంచాయతీ కన్వీనర్ నరసింహారెడ్డి, మాజీ సర్పం చ్ ఆంజనేయులు, మాజీ డీలర్ అంజన్ రెడ్డి, బసప్ప గారి అంజన్ రెడ్డి,వెంకటాద్రి, మరువ పల్లి రామకృష్ణ, నరసింహులు, శంకరప్ప మాజీ సర్పంచ్ నాగరాజప్ప తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్

## పోటీలకు పయనమైన బాల బాలికల జట్లు





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల జట్లకు ఈనెల 21 నుండి 27 వరకు ఆర్.డి.టి అనంత క్రీడామైదానం, అనంతపురం నందు సన్నాహక శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సన్నాహక శిక్షణ శిబిరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 13 జిల్లాల నుండి ప్రతిభ కలిగిన బాల,బాలికలు 32 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈరోజు జరిగిన సన్నాహక శిక్షణ శిబిరం ముగింపు మరియు క్రీడా దుస్తులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వంశీకృష్ణ ఆర్డిటి గ్రాస్ రూట్ లెవెల్ కోఆర్డినేటర్, శ్రీ వెంకటేశులు సీ.ఈ.వో సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ , నాగేంద్ర కార్యదర్శి సాఫ్ట్బాల్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పాల్గొన్నారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసి ఈ సందర్భంగా శ్రీ వంశీకృష్ణ ఆర్డిటి గ్రాస్ రూట్ లెవెల్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఆటను వృత్తిగా భావించి క్రమశిక్షణతో ఆటపై దృష్టి కేంద్రీకరించి కోచులు చెప్పిన మెలుకువలను నేర్చుకుని ఆటలో వాటిని అమలుచేసి ప్రతి కీడాకారుడు తన వ్యక్తిగతంగా కాకుండా రాష్ట్రం, దేశం కోసం ఆడినప్పుడే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని , మీరు విజయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కీర్తి ప్రతిష్టను దక్షిణ భారత దేశంలో మార్మోగేటట్లు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. వెంకటేశులు సీ.ఈ.ఓ మాట్లాడుతూ ఈనెల 28 నుండి 30 వరకు కర్ణాటక రాష్ట్రంలో తుమకూరు జరిగే జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని ఈ సౌత్ జోన్ పోటీలలో దక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాలు పాల్గొంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు లతా దేవి, రమేష్ కోచ్ లు మహేష్, సింహాద్రి, లక్ష్మీనారాయణ, వరుణ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ నక్సలైట్ రిలే దీక్ష



బుక్కపట్నం మేజర్ న్యూస్ : నక్సలైట్ గా జీవితం సాగించి జనజీవన స్రవంతిలో కలసిపోయి కొన్ని సంవత్సరాలుగా సాధారణ జీవితం గడుపుతున్నా నాకు ఉన్న ఒక్క ఆధారం ఈ అంగడి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అంగడిని కూడా కోల్పోతున్నాను. పరిహారమైన సక్రమంగా అందించి ఆదుకుంటే చాలని వేడుకుంటున్నా .మా మొర ఆలకించండి అంటూ ఓ మాజీ నక్సలైట్ రిలే నిరాహార దీక్ష కూర్చున్నారు. బుక్కపట్నం మండలంలో మాజీ నక్సలైట్ రిలే నిరాహార దీక్షకు దిగాడు. 342 రోడ్డు విస్తరణలో భాగంగా నిర్మించుకున్న అంగడి జీవనోపాధి కోల్పోతున్న తనకు న్యాయం చేయాలని న్యాయం చేసే వరకు దీక్షను కొనసాగిస్తూనే ఉంటానని స్పష్టం చేశాడు. 2005లో తాను జనజీవన స్రవంతిలో కలిసిపోయానని అప్పుడు ముదిగుబ్బ పుట్టపర్తి రహదారిలో జానకంపల్లి క్రాస్ రోడ్డుకు ఆనుకుని ఒక అంగిడిని నిర్మించుకున్నట్లు తెలిపారు ప్రస్తుతం రోడ్డు విస్తరణలో తన వేసుకున్న షెడ్డు కోల్పోతున్నానని తన రేకుల షెడ్డు కు ,బస్సు షెల్టర్ కు కలిపి మూడు లక్షల 30 వేల రూపాయలు మాత్రమే అధికారులు వేశారని చెప్పారు. దాని నుంచి వేరు చేసి నాకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని లేని పక్షంలో దీక్షను ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించబోను అన్నారు.

## పరిసరాల పరిశుభ్రం... మలేరియా నివారణకు సరైన పరిష్కార మార్గం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత మలేరియా నివారణకు సరైన పరిష్కార మార్గమని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు బాధ్యత వహించాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో వృధా నీటి నిల్వలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించడం మన వంతు బాధ్యతగా వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్, మలేరియా నిర్మూలన అధికారి భక్తుల కోదండరామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల్లో మలేరియా నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ పి.వి అనికేత్, మలేరియా నిర్మూలన అధికారి భక్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ మలేరియా పూర్తిస్థాయి నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో మురికినీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ రాత్రి సమయాల్లో దోమతెరల వినియోగం అలవాటుగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో పోలీసుల కవాతు

### ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి



**ఉరవకొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బెలుగుప్ప మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన తగ్గుపర్తి, వెంకటాద్రిపల్లి, శీర్పి, కోనాపురం, బెలుగుప్ప టౌన్లో శుక్రవారం పోలీసులచే ఫ్లాగ్ మార్చ్(కవాతు) నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, బెలుగుప్ప ఎస్ఐ శివ, విడపనకల్ ఎస్సై ఖాజావలి వజ్రకరూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ప్రధాన రహదారులలో ముఖ్యమైన కాలనీలో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వయంగా వినియోగించేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజలకు భరోసా కల్పించారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న మహమ్మద్ షరీఫ్



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని 4వ వార్డు వైసిపి నాయకులు మహమ్మద్ షరీఫ్ శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు వెను వెంటనే మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశంలో పార్టీలోకి చేరి పార్టీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ మహమ్మద్ షరీప్ సన్నావ్ అబ్దుల్ అజీజ్ అను నేను నాల్గవ వార్డుకు చెందిన వాడిని. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పనిచేస్తున్నాను.నాకు జిల్లా స్థాయి పార్టీ కార్యక్రమాలలో గానీ, నియోజకవర్గంలోని పార్టీ కార్యక్రమంలో గాని గుర్తించకపోవడం గౌరవించకపోవడం వల్ల నా క్యాడర్ తో పాటు ఉన్న నా అభిమానులు తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనై, నన్ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నా పదవికి రాజీనామా చేయాలని అందరూ నిర్ణయించడం వల్ల నేను రాజీనామా సమర్పిస్తున్నాను యని మహమ్మద్ షరీఫ్ తన రాజీనామా లేఖలో ప్రస్తావించారు. ఆయనతో పాటు వంద మంది నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్న ట్లు మహమ్మద్ షరీఫ్ పేర్కొన్నారు.



## బిజెపి, తెలుగుదేశం, జనసేన కూటమిని ఓడించండి

### - సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో శుక్రవారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి తెలుగుదేశం జనసేన కూటమిలను ఓడించాలని ప్రజలకు పిలుపునిస్తున్నామన్నారు కేంద్రంలో పది సంవత్సరాల బిజెపి పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారు వర్గాలకు అగ్రకులాలకు అనుకూలంగా ఉంటూ 80 శాతం కష్టజీవుల సంపదను 20 శాతం మంది ఉన్న సంపన్నులకు దోచిపెడుతూ పేదల హక్కులను కాల రాస్తున్నారు. మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్న వారిని అనిచివేస్తూ తన ఫాసిస్ట్ పరిపాలనను కొనసాగిస్తున్నారు. 2014, 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో బిజెపి అనేక మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగినది. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి అకౌంటులో 15 లక్షల రూపాయలు వేస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, పంటల గిట్టుబాటు ధర కల్పిస్తామని, అవినీతిని రూపుమాపుతామని తెలిపి లౌకికవాదం స్ఫూర్తిని దెబ్బతిస్తూ హిందూ ముస్లింల మధ్య ఘర్షణలను సృష్టిస్తూ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రభుత్వాలను కూలుస్తూ తమ పార్టీ ఆధ్వర్యంలో అక్రమ పద్ధతిలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ మరల తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగాను అధికారంలో లేనప్పుడు మరో విధంగాను వ్యవహరిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాము గతంలో కూడా చంద్రబాబు నాయుడు విధానాలను వ్యతిరేకిస్తున్న వారిని తీవ్రంగా అణిచివేసి ఉద్యమకారులను బూటకపు ఎన్కౌంటర్లతో వందలాది మందిని హత్య చేయడం జరిగినది. పవన్ కళ్యాణ్ కు సిద్ధాంతం, ఎజెండా లేకుండా రాష్ట్రమంతా ఎన్నికల ప్రచారం చేస్తూ బిజెపి, తెలుగుదేశంను అధికారంలోకి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తున్నారు. అందుకనే ప్రజలందరూ ఆలోచించి ఈ ఎన్నికలలో బిజెపి, తెలుగుదేశం, జనసేన కూటమిలను ఓడించాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, రామాంజనేయులు, జిలాన్, సత్తార్, పిడబ్ల్యు నియోజకవర్గ కార్యదర్శి ఆశాబీ, మాబ్బునీ, ఐఎఫ్టియు పట్టణ అధ్యక్షులు హనుమంతు, సభ్యులు భాష, రాందాస్, సురేంద్ర, నారాయణ, నారాయణస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సీతారాముల వసంతోత్సవం...



సీతారాముల శయనోత్సవం

## ముగిసిన కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు..

### అట్టహాసంగా వసంతోత్సవం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రారంభించిన బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. చివరి రోజు ఆలయ రిత్వికుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా కలస ఉద్వాసన, వసంతోత్సవం, సుదర్శన హెూమం, ద్వజ అవరోహణ, రాత్రి శయనోత్సవం కార్యక్రమాలను నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఆలయ ఈవో రమేష్ బాబు తెలిపారు.



వేద మంత్రోచ్ఛారణల నడుమ సుదర్శన హెూమం

## ఘనంగా జనసేన కార్యదర్శి అశోక్ జన్మదిన వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జనసేన నగర కార్యదర్శి అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం స్థానిక రాంనగర్ కార్యాలయంలో టీం అశోక్ సభ్యుల ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, భారీ కేక్ కట్ చేశారు. జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనల మేరకు నగర కమిటీ సభ్యులు అశోక్ కు శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నగర నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.





## బాబును మళ్ళీ రప్పిద్దాం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** బాబును మళ్ళీ రప్పిద్దాం.. అనే కార్యక్రమం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం తనకల్లు మండలం కొక్కంటి గ్రామ పంచాయతీ నందు మధుకర్ నాయుడు ఆధ్వన్నర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత పాలనలో చంద్రబాబు అమలుచేసిన సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం అటకెక్కించిందని ఈ ప్రభుత్వాన్ని గద్దధించి మళ్లీ చంద్రబాబు పాలన రప్పిద్దామని నాయకులు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మనమంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి కదిరి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కందికుంట వెంకటప్రసాద్ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని ప్రతిన బూనారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు దినకర్ నాయుడు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ ప్రశాంత్ నాయుడు, గిరిధర్ నాయుడు, జగదీష్ నాయుడు, చిన్నకోట్ల బాలకృష్ణ , మహేష్, సుబ్బన్న , శ్రీకాంత్ ,రవి, మహేష్ శ్రీరాములు, కరుణా కర, నారాయణ స్వామి, కృష్ణమూర్తి, రమణ, సురేషు, గౌస్ బాషా,అనిల్, శ్రీకాంత్, బి.రాజు, టి.అనిల్ ,హేమంతు, వెంకటేశు, తలారి సుబ్బన్న, నరసింహులు, ఉరాతి వెంకటరమణ, రవి, నారాయణ, శివన్న,చిన్నా, పాల్గొన్నారు.



## కళ్యాణదుర్గం రోడ్డులో వాహనాల తనిఖీ..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల వేళ... అక్రమ మద్యం, డబ్బు మరియు ఎన్నికల తాయిలాలు అక్రమంగా తరలించకుండా స్థానిక కళ్యాణదుర్గం రోడ్డులో అనంతపురం రూరల్ పోలీసులు ఈరోజు వాహనాల తనిఖీ చేపట్టారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రూరల్ సి.ఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు మరియు కేంద్ర సాయుధ పోలీసు సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

## టిడిపి రెబల్ అభ్యర్థిగా పోటీలో హెచ్.డి.హనుమంతు గౌడ్..

**– మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుటుంబానికి అన్యాయం చేసిన టిడిపి అధిష్టానంపై నిప్పులు చెరిగిన నాయకులు**



పుట్టపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో హిందూపురం పార్లమెంటు స్థానానికి మడకశిర తాలూకాకు సంబంధించి ఒక్కలిగ సామాజిక వర్గానికి చెందిన హరేసముద్రం గ్రామానికి చెందిన హెచ్.డి.హనుమంతు గౌడ్ , మంజుల గౌడ్ లు టిడిపి రెబల్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం స్క్రూట్నీ వెరిఫికేషన్ లో కూడా విజయవంతం అవడంతో వారు మీడియా సమావేశం నిర్వహించారు. మడకశిర నియోజకవర్గంలో 80 వేల జనాభా ఉన్న ఒక్కలిగ సామాజిక వర్గానికి ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ కూడా చేసింది ఏమీ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్ కుమార్ అభ్యర్థిత్వాన్ని మేము బలపరిచామని చివరి నిమిషంలో ఆయనకు కాదని ఎమ్మెస్ రాజుకు టికెట్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎం.ఎస్. రాజు అంటే మడకశిర రాజు అని చెప్పుకుంటున్నాడని, ఎం.ఎస్.రాజు అంటే మొత్తం సెటిల్మెంట్ రాజు అని దుయ్యబట్టారు. మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్ కుమార్ కు అన్యాయం చేసిన చంద్రబాబు, లోకేష్, బి.కె పార్థసారథి లకు మడకశిర అసెంబ్లీ నియోజకవర్గం, హిందూపురం పార్లమెంటులో టిడిపికి గట్టి ఎదురుదెబ్బ తగులుతుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా టిడిపి అధిష్టానం వక్కలిగ సామాజిక వర్గాన్ని గుర్తించి తగిన న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి తమ సత్తా ఏమిటో నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు అశ్వర్థరామప్ప, రామకృష్ణప్ప, నాయకులు ఆదినారాయణ, క్యాతప్ప, శివరామకృష్ణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలన అంతం కూటమి పంతం

**– టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజన్నప్ప**

హిందూపురం మేజర్ న్యూస్:-ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నందు పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. అరాచక పాలన అంతం కూటమి పంతం అనే నినాదంతో జగన్ రెడ్డి పాలనలో 730 హామీలు ఇచ్చి మాటతప్పిన వాటికైనా శుక్రవారం నాడు చాట్ సీట్ వేయడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో జగన్ రెడ్డి అన్ని వర్గాలను అణగదొక్కుతు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని పబ్జి లాడుతూ పైశాచిక ఆనందాన్ని అనుభవించరే తప్ప ప్రజల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కరించాలని ఆలోచన లేకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న దురదృష్టమన్నారు.ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి మరొక అవకాశం ఇవ్వాలని మరొక సారి మభ్య పెట్టడానికి సిద్ధం అయ్యారు. గొడ్డలి వేటు ,కోడీ కత్తి పోయ ఇప్పుడు గులకరాయ వచ్చ ఇంకా ఎన్నాళ్ళ కపట నాటకాలు ? ఈ కపటనాటక సూత్రధారి జగన్మోహన్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ హిందూపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ , జనసేన నాయకులు భాస్కర్, ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు రామాంజనేయులు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సునీల్, అమీన్, బాబా ఫక్రుద్దీన్ బిజెపి టిడిపి జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది.



# బిజెపి అధికారంలోకి వస్తే.. దేశంలో ఇవే చివరి ఎన్నికలు

**– ఎన్డీఏ కూటమికి.. దేశ ప్రజలకు మధ్యనే సార్వత్రిక ఎన్నికలు – సొంత చెల్లెలు చీరకట్టుపై బహిరంగ సభలో వ్యాఖ్యలు చేసిన నీచుడు జగన్ – మే 1 తేదీనే వృద్ధులకు పెన్షన్లు ఖచ్చితంగా అందజేయాలి – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కేంద్రంలో మరో మారు బిజెపి అధికారంలోకొస్తే దేశంలో ఇవే చివరి ఎన్నికలైనా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పులివెందుల సభలో సీఎం జగన్ అభివృద్ధి గురించి మాట్లాడడం పక్కనపెట్టి సొంత తోబుట్టువు కాంగ్రెస్ పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల గురించి హేళనగా మాట్లాడడం చూస్తుంటే జగన్ కు రాష్ట్ర మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉందో తెలుస్తోందన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న అవినాష్ రెడ్డిని అమాయకుడు, చిన్నపిల్లవాడు ఆదరించండి అని సభలో చెప్తుంటే దిగుజారుడు రాజకీయం కనపడుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా దేశాలలో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. భారతదేశంలో ఎన్నికలు కీలకమైనవని వారు పేర్కొన్నారు. ఈసారి ఎన్నికలు ఇండియా కూటమి , ఎన్డీఏ కూటమికి మధ్య జరిగే ఎన్నికలు కాదని, ఎన్డీఏ కూటమికి దేశ ప్రజలకు మధ్య జరిగే ఎన్నికలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా పరిపాలిస్తున్న ప్రజా సేకరణలో వ్యతిరేకత కనపడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ, యంత్రాంగం వ్యవస్థలపై కేంద్రీకృతం చేసుకొని దేశాన్ని ఆడిస్తోందన్నారు. భారతదేశంలో హిందూ జనాభా 79.8 శాతం ఉండగా ముస్లిమ్స్ లు 14.6 ఆరు శాతం మిగతా ఎక్కడ అయితే పేదరికం, చదువులు లేని చోట జనాభా పెరుగుతోం దన్నారు. భారతదేశంలో మత రాజ్యాంగాన్ని తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రతి 10 సంవత్సరాలకు జరగవలసిన



కుల గణాంక లెక్కలు ఎందుకు జరగలేదన్నారు. రాష్ట్రంలో 66 లక్షల మంది పెన్షనర్స్ ఉన్నారన్నారు. వారికి మే ఒకటో తేదీన కచ్చితంగా ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేయాల్సిన బాధ్యత అధికారుల దే అన్నారు. రాష్ట్రంలో లక్ష 26 వేలమంది సచివాల యం మంది ఉద్యోగులు ఉంటే ఒక్కొక్కరు 50 మంది వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేస్తే మధ్యాహ్నానికి అంతా పూర్తి అవుతుందని వారు పేర్కొన్నారు. పింఛన్ ఒకటో తేదీనే సక్రమంగా పంపిణీ చేయకపోతే ఎన్నికలు ఉన్నా సరే సిపిఐ ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు పడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి సి. జాఫర్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పాలమల్లి, జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ స్వామి,ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి, సింగనమల నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, కాంగ్రెస్ మైనారిటీ నగర అధ్యక్షులు హనిగి షారిమిస్ వల్లి, కాంగ్రెస్ నగర్ ఉపాధ్యక్షులు హాజీ బషీర్ అహమ్మద్ పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి : ఎన్నికల పరిశీలకులు

హిందూపురం మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు దీపక్ రామచంద్ర తివారి , అనుభుక్ కుమార్ సూచించారు. శుక్రవారం రాప్తాడు, మడకశిర, హిందూపురం తాసిల్దార్ కార్యాలయాలను వేరువేరుగా ఎన్నికల పరిశీలకులు సందర్శించి సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విషయాలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా పరిశీలకులు ఆయా అసెంబ్లీ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ ఆయా నియోజకవర్గాలలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు , ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్న విషయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే కౌంటింగ్, భద్రత ఏర్పాట్ల చర్యలు, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధంగా ఎం సి ఎం సి తదితర కమిటీల పర్యవేక్షణ పనితీరు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కౌంటింగ్ కు సంబంధించిన శిక్షణ , స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టిన పనులు, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు , అలాగే పోలింగ్, కౌంటింగ్ లలో ఉద్యోగ సిబ్బంది ఏర్పాటు చర్యలు తదితర వివరాలు తదితర అంశాల గురించి హిందూపురం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.



పోలింగ్ రోజున ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అలాగే ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ బాధ్యత యుతంగా విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఆర్ ఓ వసంత కుమార్, తాసిల్దార్ సీతారాం, మడకశిర ఆర్ ఓ గౌరీ శంకర్, హిందూపురం తాసిల్దార్ ఎన్నికల విభాగం అధికారులు రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు సీఎం జగన్మోహన్ రెడ్డి మోసం చేశారు

**– టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటను గెలిపించుకుంటాం**

కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసి, తమ స్వార్థ ప్రయోజనాలు కోసం ఇన్నిరోజులు వైసిపి బీజేపీతో అంటకాగింది వాస్తం కాదా అని టీడీపీ మైనార్టీ నాయ కులు బహువుద్దిన్, అక్రమ్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ ను ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలోని ఆకాష్ ఫంక్షన్ హాల్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మైనార్టీ లను అన్ని రకాలుగా మోసం చేశారని, ఆయనకు వచ్చే ఎన్నికల్లో మైనార్టీల తడాఖా ఏమిటో చూపి స్తామన్నారు. మైనా ర్టీలను మోసం చేసిన జగన్ మరోసారి మో సం చేయడానికి వస్తు న్నారని ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి కోసం కుల,మతా లను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ రెచ్చగొడు తున్నారని ఆరోపిస్తూ సరైన పద్ధతి కాద న్నారు. ఇటీవల వరకు బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 55 బిల్లు లకు వైసీపీ మద్దతు పలికినది వాస్తవం కాదని ప్రశ్నించారు. కేసులు కోసం మోడీకి తొత్తులుగా వైసీపీ మారిందని ఈ విష యం గుర్తుంచుకుంటే మంచిదని హితువు పలికారు. మైనార్టీల కోసం గత టిడిపి



ప్రభుత్వంలో 52 సంక్షేమ పథకాలను అమలు చేశారని వైసీపీ ప్రభుత్వం అధి కారంలోకి రాగానే వాటిని తొలగించిందని విమర్శించారు. ప్రస్తుతం మైనార్టీలకు రెట్టింపు పథకాలు రావాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మైనార్టీల పక్షపాతి కందికుంట సొంత నిధులతో షాదిమ హాల్ నిర్మించిన ఘనత కందికుంటకే దక్కుతుం దన్నారు. వచ్చే ఎన్నికల్లో కదిరిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ను అఖండ మెజారితో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు . సమావేశంలో మైనార్టీ నాయకులు , పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, ఆయుబ్ ఖాన్, అహ్మద్ వలి, కిరణ్ షోకత్ అలీ, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు బోల్తా ఘటనలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన పోలీసులు

**– సకాలంలో వైద్య సేవలు అందడంతో సేఫ్ అయిన క్షతగాత్రులు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు బళ్ళారి నుండి సుమారు 50 మంది ప్రయాణికులతో కళ్యాణదుర్గం బయల్దేరింది. శుక్రవారం సాయంత్రం 6.10 గంటల సమయంలో కళ్యాణదుర్గం మండలం మల్లికార్జునపల్లి సమీపంలో రోడ్డుకు ఎనుము అడ్డం రాగా దానిని తప్పించే క్రమంలో బస్సు నియంత్రణ కోల్పోయి రోడ్డుకు ఎడమవైపు బోల్తా పడింది. ఈ సమాచారం తక్షణమే అందుకున్న కళ్యాణదుర్గం యు.పి.ఎస్ సి.ఐ హరినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్నారు. గాయపడిన ఆరుగురి ప్రయాణికులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో తక్షణమే తరలించి కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. సకాలంలో వైద్య సేవలు అందడంతో ఆరుగురు ప్రయాణీకులు సేఫ్ అయ్యారు. కళ్యాణదుర్గం యు.పి.ఎస్ సి.ఐ హరినాథ్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసుల్ని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అభినందించారు

## జిల్లా కేంద్రంలో వాహనాల తనిఖీలు ముమ్మరం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో వాహనాల తనిఖీలలో నగర సి.ఐ లు పాల్గొన్నారు. ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ మార్గ్ లో... టూటౌన్ సి.ఐ క్రాంతికుమార్, ఎస్సై రుష్యేంద్రబాబుల ఆధ్వర్యంలో నాయక్ నగర్ రైల్వే గేటు... త్రీటౌన్ సి.ఐ సి.ఐ ధరణీకిశోర్ ఆధ్వర్యంలో శ్రీసెవెన్ కన్వెన్షన్ సమీపంలో... నాల్గవ పట్టణ సి.ఐ ప్రతాప్ రెడ్డి, ఎస్సై నాగమధుల ఆధ్వర్యంలో చంద్రబాబు కొట్టాల సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయా రహదారుల గుండా వెళ్లిన ప్రతీ వాహనాన్ని చెక్ చేసి అక్రమ మద్యం, డబ్బు, ఎన్నికల ఉచితాలుకు సంబంధించిన వస్తువులు అక్రమ రవాణా జరుగకుండా లోతుగా తనిఖీ చేశారు.

## అనంతలో గెట్ టు గెదర్

**మేయర్ మొహమ్మద్ వసీం సలీం మిత్ర బృందం నేతృత్వం లో కార్యక్రమం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని అనంత కన్వెన్షన్ హాల్ లో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం నేతృత్వంలో శుక్రవారం రాత్రి ప్రత్యేక గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానంగా వారి మిత్రబృందం నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఏళ్ల తరబడి తమ స్నేహ పూర్వకమైన వాతావరణాన్ని అందరితో పంచుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి మాల గుండ్ల శంకర్ నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటివారు ఎందరికో ఆదర్శమని కొనియాడారు. కేవలం విద్యాబుద్ధులు నేర్చుకోవడమే కాదు ఆపదలో ఉన్న వారికి సహాయం అందించాలని గొప్ప సంకల్పంతో అందరూ ఏకతాటిపై వచ్చి అపర్ణ హస్తం కోసం ఎదురుచూసే వారికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్న ఇలాంటి మిత్ర బృందం ఎందరికో ఆదర్శమని వారు కొనియాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి గొప్ప ఆదర్శవంతమైన మిత్రబృందం ఉండడం గర్వకారణం అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, మొగల్ సైఫుల్ల బేగ్ వారి మిత్రబృందం పాల్గొన్నారు.



## ఇవి ప్రజల తలరాత మార్చే ఎన్నికలు : మాజీ మంత్రి పల్లె



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** ఇవిప్రజల తలరాత మార్చే ఎన్నికలని ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని టీడీపీకి ఓటు వేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా శుక్రవారం బుక్కపట్నం పంచాయతీలో ఇంటింటా పర్యటించి సైకిల్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతకు ముందు బుక్కపట్నం విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి వారిని ఆశీర్వదించారు. ప్రచారానికి ప్రజల్లో అనూహ్య స్పందన లభించింది. యువత మహిళలు వృద్ధులను వారు ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూర ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల తలరాత మార్చే ఎన్నికలనీ ప్రజలు ఆలోచించి టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి బాగా మాటలు కారి అని ప్రజలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. అభివృద్ధి చేసే టీడీపీని అధికారంలోకి తీసుకొని రావాలని కోరారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ఇచ్చే డబ్బు ,మద్యం ప్రలోభాలకు ఓటర్లు లొంగకుండా మంచి పాలన అందించే చంద్రన్న కు మద్దతుగా నిలవాలని అన్నారు ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల భవిష్యత్‌కు పునాదులు వేసిన వైఎస్ జగనన్న

**– ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు – ఎన్ని కూటములొచ్చినా మళ్ళీ జగనన్నే సీఎం**



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును గ్రామాల్లో గెలుపు లక్ష్యంగా అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతూ..తనను భుజాలపై ఎత్తుకుంటున్నారు. రాష్ట్రంలో పేదల బంగారు భవిష్యత్ కు ఈ ఐదేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పునాదులు వేశారని, మరొక అవకాశం ఇస్తే, ఆ పునాదుల మీద బహుళ అంతస్తుల సౌదాన్ని నిర్మిస్తారని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. పుట్లూరు మండలం కడవకల్లు, సంజీవపురం, ఓబులాపురం, దోసలేడు, చెర్లోపల్లి గ్రామాలలో “మన ఊరికి మన వీరా “ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులు, జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలసి ఆయన నిర్వహించారు. పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా అందరినీ ప్రకటిస్తూ, జగనన్న పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమాన్ని, గత టీడీపీ పాలనలో ప్రజలకు చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరించారు. మళ్లీ ఇలాంటి గొప్ప సంక్షేమం పాలన కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తను మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నవరత్నాలతో ఓ పక్క పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూనే మరోపక్క ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేశారని వివరించారు. పేదలకు విద్య వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టించి ఇస్తున్నారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలు పెంపునకు సీఎం జగనన్న గట్టి పునాదులు వేశారని, పేదల అభ్యున్నతి గిట్టని ప్రతిపక్షాలు జగనన్న వేసిన పునాదులు కూల్చివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగా పెత్తందారి పార్టీలన్నీ ఒక్కటయ్యాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో పేదలకు పెత్తం దారులకు మధ్య జరిగే యుద్ధంలో పేదలంతా జగనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు. టిడిపి ఎన్ని కూటములతో వచ్చినా జగనన్న వైపు ప్రజలు ఉన్నారన్నారు. నియోజకవర్గంలో ఐదేళ్లలో కనిపించని టిడిపి అభ్యర్థి ఎన్నికల సమయం అయ్యేసరికి ఓట్ల కోసం ఇంటి వద్దకు వస్తున్నారన్నారు. ఓటమి భయంతో నానా తంటాలు పడుతూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్న సంక్షేమానికే ప్రజలు పట్టం కడుతారన్నారు. నియోజకవర్గంలో టిడిపికి ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా విద్యుత్ పోల్

**– ఇటీవల నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు..**

**– అధికారుల నిర్లక్ష్యం – ప్రజలకు తీవ్ర ఇక్కట్లు..**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న రెండవ డివిజన్ భాగ్యనగర్ ఆరవ క్రాస్‌లో రోడ్డుకు అడ్డంగా విద్యుత్ పోల్ నిలిచింది. ఇటీవల నూతనంగా సిసి రోడ్డును నిర్మించారు. విద్యుత్ పోల్ ను అలాగే ఉంచి రోడ్డును నిర్మించారు. ఇదేమి విడ్డూరం అంటూ ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. రోడ్డుకు అడ్డంగా విద్యుత్ పోల్ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా మేల్కొని రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్ ను మార్చాలని కోరుతున్నారు.

